RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

1 YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 11 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 11 january 2025 PAGES : 8 PRICE : 5/-



## అ నోట్లు ఎక్కడ?

- మిస్టరీగా మారిన రూ.6,700 కోట్లు..
- ఇప్పటికీ తిరిగి రాని నోట్లు..
- రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది.
- భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశం
- 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు

# బ్రాండ్ ఏపీ

- గత పాలకులు వల్ల అన్ని రంగాలు పతనం
- నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టి
- గత పాలకులు అన్ని రంగాలను పతనం చేశారు
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబు
- ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం
- నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి.
- బ్రాండ్ ఏపీ ముందుకెళ్తోంది




**గంటూరు**

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణ రంగం అభివృద్ధిపై దృష్టి సారించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా - మిగతా3లో



## జగన్ శవరాజకీయాలు మళ్లీ మొదలుపెట్టారు

బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

తిరుపతికి వచ్చిన జగన్.. తొక్కిసలాట బాధితులను పరామర్శించి అనంతరం శవరాజకీయాలకు తెరతీశారు

ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ చిన్నాన వైఎస్ వివేకా గొడ్డలిపోటు ఎలా జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు

ఎన్నికల్లో గెలిచేందుకు కోడి కత్తి డ్రామాను జగన్ ఎంత ఆసక్తికరంగా రక్తికట్టించారే విషయం సైతం ప్రజలందరికీ తెలుసు

**కర్నూలు**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత స్పందించారు. తిరుమల వెంకన్న వైకుంఠ ద్వార దర్శన టికెట్ల కోసం వెళ్లి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారని, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా - మిగతా3లో

## రాజధానిలో అభివృద్ధి పనులకు టెండర్లు



- ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధింపు
- ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు సీఆర్‌డీఏ టెండర్లు
- వైసీపీ నిర్లక్ష్యంతో నిలిచిన పనులను పూర్తి చేసేందుకు బిడ్లు ఆహ్వానం
- రూ.2,816 కోట్ల విలువైన పనులకు టెండర్‌లను పిలిచిండి సీఆర్డీఏ
- బిడ్లను దాఖలు చేసేందుకు ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధించింది.



## మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం

- గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు
- హిందుత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలు
- అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నది
- శరద్ పవార్ ప్రశంస

## గత ప్రభుత్వం.. ప్రభుత్వ డెయిరీలను చంపేసింది

- కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు
- మీరు ఇచ్చిన విజయంతో రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- దేశం రుణం తీర్చుకోవాలని యువతకు ఆయన పిలుపు
- పల్లె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక



**కాకినాడ/అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులం షెడ్లు ఏర్పాటు చేశామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం మండలం కుమారపురంలో గోకులం షెడ్లను శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది సంక్రాంతి వేడుకలను అద్భుతంగా జరుపుకుందామని అనుకున్నామన్నారు. కానీ తిరుపతిలో తొక్కిసలాట ఘటన తనను - మిగతా3లో



## మోదీతో చంద్రబాబుతో సక్రమ సంబంధం

- జగన్‌ది అక్రమ సంబంధం.. వైఎస్ షర్మిల ఎద్దేవా
- అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారు
- సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వుతున్నారు
- ప్రజలు సమానంగా,స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే

**అమరావతి**

బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హేళనగా మాట్లాడారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారని మండిపడ్డారు. సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పోస్టర్‌ను రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ శ్రీ మాణిక్యం ఠాగూర్‌తో కలిసి వైఎస్ షర్మిల ఆవిష్కరించారు. - మిగతా3లో

## తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం

25 లక్షల నగదు.. కుటుంబంలో ఒకరికి జాబ్..

తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీటీడీ పరిహారం

తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారు

**తిరుపతి**

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు టీటీడీ ప్రగాఢ సానుభూతి తెలిపింది. తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. తొక్కిసలాటలో మృతిచెందిన ఆరుగురి కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం అందజేయాలని టీటీడీ తీర్మానించిందని బీఆర్ నాయుడు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు - మిగతా3లో



# బ్రాండ్ ఏపీ



-మొదటిపేజీ తరువాయి

అభివద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాం. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారని పేర్కొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు.

కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు.

భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# గత ప్రభుత్వం.. ప్రభుత్వ డెయిరీలను చంపేసింది

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా బాధించిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని మాములుగా నిర్వహిస్తున్నామని వివరించారు. కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు అని ఈ సందర్భంగా సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మీరు ఇచ్చిన విజయంతో రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. దేశం రుణం తీర్చుకోవాలని ఈ సందర్భంగా యువతకు ఆయన పిలుపు నిచ్చారు. పల్లె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక అని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అయితే గ్రామాల్లో విధులు నిర్వహించే క్రమంలో మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. తాము అండగా ఉంటామని అధికారులకు పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు.

6 నెలల్లో ఏం చేశారని అడిగిన వారికి చెబుతున్నానంటూ .. తాము ఈ కాలంలో 12,500 గోకులాలు నిర్మించామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందన్నారు. భవిష్యత్తులో మరో 20 వేల గోకులాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. గత ప్రభుత్వం అమూల్‌ను తీసుకొచ్చి.. ప్రభుత్వ డెయిరీలను చంపేసిందని మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వం గోకులాలపై సైతం దృష్టి పెట్టలేదన్నారు. అయితే గోవులు, గోకులాలను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు.

మరోవైపు.. ఈ ఆరు నెలల్లో కూమిటి ప్రభుత్వం ఏమి చేసిందంటూ వైసీపీ అగ్రనేతలు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విధంగా సమాధానమిచ్చారు.

**టీటీడీ పాలక మండలి క్షమాపణ చెప్పి తీరాల్సిందే**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై టీటీడీ పాలక మండలి క్షమాపణ చెప్పాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అన్నారు. డిప్యూటీ సీఎంగా ప్రభుత్వంలో ఓ బాధ్యత గల వ్యక్తిగా ఘటనపై ప్రజలకు క్షమాపణ చెప్పానని, తానే క్షమాపణ చెప్పినప్పుడు మీరు కూడా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో, ఏఈవో క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని అన్నారు. పిఠాపురం మండలం కుమారపురంలో గోకులం షెడ్లు ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. బాధితుల ఆర్తనాధాలు వింటే బాధ ఏంటో అర్థమవుతుందని సూచించారు. క్షమాపణ చెప్పి తీరాలని, వేరే దారి లేదని అన్నారు. క్షమాపణ చెప్పటం వల్ల పోయిన ప్రాణాలు రావు కాని, మీరు కోరే క్షమాపణతో ప్రజలు గౌరవంగా ఫీలవుతారని అన్నారు. గరుడ ఉత్సవాలకు నాలుగు లక్షల మంది వస్తే విజయవంతంగా నిర్వహించగా కేవలం 2500 మంది ఉన్న స్థలంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల దురదృష్టకర ఘటన జరిగిందని అన్నారు.

**హనీమూన్ పిరియడ్ అయిపోయింది**

ఆరు నెలల హనీమూన్ పిరియడ్ అయిపోయింది. ఇప్పటివరకూ అధికారులను కూర్చొబెట్టి సమీక్షలు నిర్వహించా. ఇకపై సక్రమంగా పనిచేయని అధికారులను సహించే లేదని ఎక్కడికక్కడా నిలదీతలే ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 15 ఏండ్ల పాటు కూటమితో కలిసి ఉండాలని శక్తి పీఠం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్నానని అన్నారు. కాని అధికార యంత్రాంగం సహకారం కావాలని కోరారు. ఉద్యోగుల కష్టాలు తనకు తెలుసని అన్నారు . తనకు అధికారం అలంకారం కాదని, బాధ్యతగా గుర్తించానని వెల్లడించారు. పిఠాపురంలో శాంతి భద్రతలు భంగం వాటిల్లితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎవరి బాధ్యత వాళ్లు సరిగా నిర్వహించినట్లయితే తిరుపతి లాంటి ఘటనలు పునరావృతం కావని అన్నారు. ఒక్క అధికారి సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు క్షతగాత్రులు కావడంతో జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం ఫలితం అనుభవించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తమ విధుల్లో లోపం రాకుండా పనిచేసినప్పుడే ప్రజలకు , ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు రావని వెల్లడించారు. గత ప్రభుత్వంలో అలవాటుపడి కొంతమంది పనిచేయడం మానేశారని ఆరోపించారు.రాజ్యాంగం ఇచ్చిన విధులను సంపూర్ణంగా పరిరక్షించాలని, తప్పు చేసిన వారు ఎంతటి వారిపైన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. నిన్న తిరుపతి పర్యటనలో తనను చూసి కేరింతలు, ఈలలు కొట్టడాన్ని తప్పుపడుతూ యువత సందర్భోచితంగా వ్యవహరించాలని సూచించారు. పిఠాపురం నియోజకవర్గంలో ఈవ్ టీచింగ్ అనేది మరోసారి కనిపించవద్దని, ఆ దిశగా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలో నేరాలను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ హయాంలో నడిచే డెయిరీలను మూసివేసిన నాయకులు సొంత డెయిరీలు ఏర్పాటు చేసుకున్నారని దుయ్యబట్టారు.

# తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం



-మొదటిపేజీ తరువాయి

భక్తులకు రూ 5 లక్షలు పరిహారం, స్వల్పంగా గాయపడ్డ 31 మంది భక్తులకు రూ 2 లక్షలు పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికే చెక్కులు సిద్ధం చేశామని చెప్పారు. రేపు బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేస్తామని పేర్కొన్నారు. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మృతుల కుటుంబాల్లోని పిల్లల విద్య ఖర్చులు టీటీడీనే భరిస్తుందని తెలిపారు.

తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారని బీఆర్ నాయుడు తెలిపారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలనే చేశారా అనే అంశంపై విచారణ చేయిస్తామని చెప్పారు. విచారణ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఇలాంటి తొక్కిసలాట ఘటనలు మున్ముందు జరగకుండా చూస్తామని చెప్పారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఆ పది మందికి మంత్రులకు డేంజర్ బెల్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లలోనే కొందరు మంత్రులతో ప్రభుత్వానికి తలనొప్పులు తప్పడం లేదు. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధుల వంటి విషయాల్లో ప్రభుత్వం సాధించిన విజయాల కంటే కొందరు మంత్రుల వ్యవహారాలకే జనంలో ఎక్కువ పబ్లిసిటీ లభించింది. ముఖ్యమంత్ర పదేపదే చెబుతున్నా వాటిని పట్టించుకోకుండా సాగిస్తున్న వ్యవహారాలతో చికాకులు తప్పడం లేదు.ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం అంత సులువుగా ఏమి జరగలేదు. ఐదేళ్లు ప్రతి పక్షంలో సవాళ్లు, అవమానాలు, కష్టాలని అధిగమించి అధికారంలోకి వచ్చారు. టీడీపీ అధ్యక్షుడు 53 రోజుల పాటు జైలు జీవితాన్ని కూడా అనుభవించాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు ఆర్నెల్ల లోనే ఈ విషయాలు మర్చిపోయినట్టు వ్యవహరిస్తున్నారు.అవినీతి వ్యవహారాలకు దూరంగా ఉండాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని ముఖ్య మంత్రి పదేపదే చెబుతున్నా కొందరి తీరు మాత్రం మారడం లేదు. ఆర్నెల్లలోనే దాదాపు పది మందికి పైగా మంత్రుల పని తీరుపై తీవ్ర ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. అదే సమయంలో వారి పేర్లపైనే ఎందుకు చర్చ జరుగుతోందనే వాదన కూడా లేకపోలేదు. ఇప్పటి వరకు ఆరోపణలు వచ్చిన వారంతా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే కావడం మరో రకమైన చర్చకు కారణం అవుతోంది.ఏపీ మంత్రుల్లో అందరి కంటే ముందు రవాణా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అందరికంటే ముందు వార్తల్లో నిలిచారు. మంత్రి భార్య ఎస్కార్ట్‌గా రాలేదని పోలీస్ అధికారిని దుర్భాషలాడటం చర్చనీయాంశం అయ్యింది. ఆ తర్వాత అదే బాటలో ఇతర మంత్రులు నడిచారు.ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో చాలామంది తొలిసారి మంత్రి పదవుల్ని దక్కించుకున్న వారే ఉన్నారు. సీనియర్లను కాదని జూనియర్లకు మంత్రి పదవులు ఇస్తే వారంతా సొంత వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మంత్రులంతా అదే ఫాలో అవుతున్నారు. ఏదొక వివాదాన్ని తలకు ఎత్తుకుంటున్నారు.రామ్ ప్రసాద్ రెడ్డి తర్వాత వాసం శెట్టి సుభాష్ వ్యవహార శైలిపై టీడీపీ అధినేత చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సీనియర్లను కాదని టీడీపీల వాసంశెట్టి సుభాష్‌కు అవకాశం కల్పించడంతో సొంత పార్టీ నేతలు ఆయనకు వ్యతిరేకంగా మారారు. ఆ తర్వాత మంత్రి పార్థ సారధి, హోంమంత్రి అనిత, రెవిన్యూ మంత్రి ఆనగాని సత్యప్రసాద్, సివిల్ సప్లైస్ మంత్రి నాదెండ్ల, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇలా ఒకరి తర్వాత ఒకరు కూటమి పార్టీల్లో నేతలు వార్తల్లో నిలిచారు.అయా శాఖల్లో అవినీతి వ్యవహారాలపై పత్రికల్లో ప్రముఖంగా కథనాలు రావడమో, మంత్రులు సంబంధం లేని వ్యవహారాల్లో తల దూర్చి బొప్పి కట్టించుకోడమో జరిగాయి. కొన్ని శాఖల్లో మంత్రులు శృతి మించి సంపాదనపై పడ్డారనే ప్రచారం జరగడంతో ప్రభుత్వానికి ఆర్నెల్లలోనే బోలెడు అప్రతిష్టను మూటగట్టేలా చేసింది. పోస్టింగులు, ప్రమోషన్లలో కొందరు మంత్రులు గల్లాలు తెరవడం, ఆ విషయాలు బయటకు పొక్కడం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేలా చేసింది.అయితే మంత్రుల అవినీతి వ్యవహారాల్లో కొందరి పేర్లే ప్రముఖంగా బయట ప్రచారం జరగడం కూడా వ్యూహాత్మకమేనని భావన కూటమి పార్టీ నేతల్లో ఉంది. అయా పార్టీల్లో అంతర్గతంగా ఉన్న పరిస్థితులతో పాటు సమయం దాటిపోతే మళ్లీ అవకాశం వస్తుందో రాదోననే ఆందోళనతోనే మంత్రులు రెచ్చిపోతున్నారనే వాదన ఉంది.ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో తాము చేసిన పొరపాట్లు, తప్పుల్ని కవర్ చేయడానికి కులం, సామాజిక కార్డులను తెరపైకి తీసుకురావడం కూడా అయా పార్టీలకు కొత్త చిక్కులకు కారణమవుతోంది. తాము మాత్రమే తప్పు చేస్తున్నామా, మిగతా వారు శుద్ధపూసలా తరహా చర్చలతో ప్రధానంగా టీడీపీ ఇరకాటంలో పడుతోంది. కీలక శాఖలు, బాధ్యతలన్నీ కొందరి చేతుల్లో ఉంటే నిధులు లేని, ప్రాధాన్యత శాఖలపై ప్రచారం ఏమిటని వాదిస్తున్నారు. దీంతో అటు ప్రభుత్వ ప్రతిష్టపై ప్రభావంతో పాటు కూటమి పార్టీల తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## జగన్ శవరాజకీయాలు మళ్లీ మ్నెదలుపెట్టారు

-మొదటిపేజీ తరువాయి

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. మరోవైపు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, సిబ్బందికి సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. వేంకటేశ్వర స్వామివారికి సంబంధించి ఆ పుణ్య క్షేత్రంలో ఎటువంటి తప్పిదాలకూ అవకాశం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వారిని ఆదేశించినట్లు మంత్రి సవిత చెప్పుకొచ్చారు.

**జగన్ శవరాజకీయాలు..**

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మళ్లీ శవరాజకీయాలు మొదలుపెట్టారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతికి వచ్చిన జగన్.. తొక్కిసలాట బాధితులను పరామర్శించి అనంతరం శవరాజకీయాలకు తెరతీశారని మంత్రి ధ్వజమెత్తారు. ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ చిన్నాన వైఎస్ వివేకా గొడ్డలిపోటు ఎలా జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని సవిత చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో గెలిచేందుకు కోడి కత్తి డ్రామాను జగన్ ఎంత ఆసక్తికరంగా రక్తికట్టించారే విషయం సైతం ప్రజలందరికీ తెలుసని మంత్రి మండిపడ్డారు. జగన్ శవరాజకీయాలు గతంలోనూ పలుసార్లు తెలుగు ప్రజలందరూ చూశారని సవిత ధ్వజమెత్తారు.

**చంద్రబాబు అంటే అది..**

అధికారం ఉన్నా, లేకున్నా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే సీఎం చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతారని మంత్రి సవిత చెప్పుకొచ్చారు. రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినప్పుడు 30 మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి గుర్తు చేశారు. వరదలకు ఏకంగా ఐదు గ్రామాలు మునిగిపోయాయని, ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి చెప్పుకొచ్చారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు.. అన్నమయ్య ప్రాజెక్టు వద్దకు వెళ్లి మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను పరామర్శించారని మంత్రి సవిత గుర్తు చేశారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి కుటుంబానికీ రూ.లక్ష విరాళంగా అందచేశారని మంత్రి చెప్పుకొచ్చారు. నిత్యం ప్రజల కోసం ఆలోచించే సీఎం చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మంత్రి సవిత ఆగ్రహించారు.

## మోదీతో చంద్రబాబుతో సక్రమ సంబంధం..



-మొదటిపేజీ తరువాయి

అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం రాసింది అంబేద్కర్ అని.. ఆయన రాసిన రాజ్యాంగం నేటికీ మనకు శాసనమని అన్నారు. మన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. ప్రజలు సమానంగా,స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో అంబేద్కర్ వెలుగు నింపారని.. అంటరానితనం నిర్మూలనపై అంబేద్కర్ జీవితకాలం పోరాటం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ జపం చేస్తుందని స్పష్టం చేశారు.

పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని హేళన చేస్తుంటే ఏపీకి చెందిన టీడీపీ, వైసీపీ, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఏపీ ప్రజలను ప్రధాని మోదీ వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. హెూదా ఇస్తామని మోసం చేశారని.. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదని అన్నారు. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబు సక్రమ సంబంధం%ొ% జగన్‌ది అక్రమ సంబంధమని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాల ఓట్లుతో గెలిచిన జగన్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారని నిలదీశారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమేనని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయకుంటే మోదీ వెంటనే అమిత్ షాను బర్తరఫ్ చేయాలన్నారు.

## రాజధానిలో అభివృద్ధి పనులకు టెండర్లు..



**అమరావతి :** రాజధానిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు సీఆర్‌డీఏ టెండర్లను పిలిచింది. రాజధానిలో రూ.2816 కోట్లతో అభివృద్ధి పనులకు ఏపీ సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించి.. వైసీపీ నిర్లక్ష్యంతో నిలిచిన పనులను పూర్తి చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. రూ.2,816 కోట్ల విలువైన పనులకు టెండర్‌లను పిలిచింది సీఆర్డీఏ. బిడ్లను దాఖలు చేసేందుకు ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధించింది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సాంకేతిక బిడ్లను సీఆర్డీఏ తెరవనుంది. పాలవాగు, గ్రావిటీ కాలువల పనులతో పాటు రాజధాని నగరంలోని వివిధ ప్రాంతాల్లోని రోడ్లకు సంబంధించిన పనులకు టెండర్లను ఆహ్వానించారు. అనంతవరం నుంచి ఉండవల్లి వరకు కొండ వీటి వాగును, దొండపాడు నుంచి కృష్ణాయ పాలెం వరకు పాలవాగును వెడల్పు, లోతు చేసే పని కోసం శాఖమూరులో రూ. 462.26 కోట్లతో 0.03 టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నారు. రూ.303.73 కోట్లతో 7.83 కి.మీ. పొడవు కాలువ నిర్మాణం, 0.1 టీఎంసీ సామర్థ్యంతో కృష్ణాయపాలెం రిజర్వాయర్ పనులను చేయనున్నారు. వీటితోపాటు రూ.372.23 కోట్లతో ఈ8 రోడ్డు, రూ.419.96 కోట్లతో ఈ9, రూ.241.67 కోట్లతో ఈ14, రూ.443.84 కోట్లతో ఎన్12, రూ.183.21 కోట్లతో ఎన్6, రూ.364.41 కోట్లతో ఈ3 ఇలా వివిధ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేయనున్నారు. వాననీటి మళ్లింపు కాలువలు, తాగునీటి సరఫరా పైపులైన్లు, డ్రెయినేజీలు, పచ్చదనం అభివృద్ధి, పాదచారులు- సైకిల్ ట్రాక్లు, విద్యుత్, కమ్యూనికేషన్ తీగలను అమర్చేందుకు డక్ట్ నిర్మాణం కోసం సీఆర్డీఏ టెండర్లను పలిచింది.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రైతుల కన్నుల్లో ఆనందం నింపిన ఎంపిడిఓ

**ఆగిపోయిన బిల్లులను చేసిన ఉపాధి అధికారులు**
**వెలుగు కథనానికి స్పందన**
**వెలుగు పత్రికకు ధన్యవాదాలు తెలిపిన రైతులు**


వెలుగు
కూటమి ప్రభుత్వంలో రైతులకు నరకం
- ఎంపిడిఓనా మజాకా...?
- డబ్బులు ఇస్తేనే బిల్లులు చెల్లిస్తారా...?
- పిడి పల్లి లో 17 మంది రైతుల బిల్లులు నిలిపివేసిన ఉపాధి సిబ్బంది
- బిల్లులు ఆపడం వెనక ఎంపీడీఓ హస్తం ఉందా..?
- మొక్కలు బతికున్నా కమిషన్లు ఇవ్వలేదనే కారణంతోనే బిల్లులు ఆపారా..?
- రైతులు ఎన్నిసార్లు అడిగినా బిల్లులు చేయకుండా దాట వేస్తున్న సిబ్బంది
- ఎనిమిది నెలలుగా నిలిచిపోయిన బిల్లులు
- అధికారుల తీరుతో ప్రభుత్వం పై ఆగ్రహం
- కలెక్టర్ స్పందిస్తేనే రైతులకు బిల్లులు వచ్చేది

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 10)
ఈ సంక్రాంతి పర్వదినాన రైతుల కన్నుల్లో ఆనందం నింపారు పుల్లలచెరువు ఎంపిడిఓ. వి.వసంతరావు నాయక్ గత ఎనిమిది నెలలుగా రాని బిల్లులను ఉపాధి అధికారుల చే చేయించి వారి ఆర్థిక కష్టాలు తీర్చారు. గత సోమవారం షణ్ముఖ వెలుగు దిన పత్రికలో "కూటమి ప్రభుత్వంలో రైతులకు నరకం అనే శీర్షికణ రైతులకు నిలిచిపోయిన ఉపాధి హామీ పథకం పనుల బిల్లుల విషయం పై కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై జిల్లా కలెక్టర్, డ్వామా పీడీలు దృష్టి సారించి వాస్తవాలు కనుగొన్నారు. కారణాలు ఏమైనా గాని బిల్లులు నిలిచిపోయిన మాట వాస్తవమని ఒప్పుకున్న ఎంపిడిఓ ఉపాధి అధికారులతో చర్చించి ఆ బిల్లులను చేయించారు. దీంతో మండలంలోని పిడికిటివారి పల్లి పంచాయతీకి చెందిన 19 మంది రైతులు తమ ఆనందాన్ని కృతజ్ఞతల రూపంలో ఎంపిడిఓకు, తమ కష్టాలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళేందుకు కథనం ప్రచురించిన "షణ్ముఖ వెలుగు దినపత్రిక" యాజమాన్యం, పుల్లలచెరువు ప్రతినిధి మరియదాసుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పీసీపల్లి ఉపాధిలో ఆల్‌ఔట్

**ఎపిఓతో పాటు టిఏలు సస్పెన్షన్**
**పీసీపల్లి టిఏ కాశిరెడ్డి వాలిచర్లలో ఉపాధి కూలీ**
**అవినీతిలో జోగుతున్న ఉపాధి అధికారులు**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 10)




పీసీపల్లి మండలంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఏపితో పాటు టిఏలు అందరూ సస్పెన్షన్‌కు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పేదల కోసం పెట్టిన ఉపాధిహామీ పథకం పక్కదారి పడుతోంది. కూలీలకు ఉపాధి చూపాల్సిన అధికారులు అందినకాడికి దండుకుంటున్నారు. జిల్లా స్థాయి ఉపాధి దళారులు పీసీపల్లిలో ఉండడంతో అక్కడ అవినీతికి హద్దు లేకుండా పోయింది. ఉపాధి హామీ పథకం పనుల పై ప్రజావేదికలు నిర్వహిస్తుండడంతో అధికారుల అవినీతి బట్టబయలువుతుంది. ఉపాధి పథకంలో కొలతల మాటున నిధులు మింగే టెక్నికల్ అసిస్టెంట్‌లు మరీ బరితెగిస్తున్నారు. పీసీపల్లి మండలంలో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ కాశిరెడ్డి కనిగిరిలో నివాసం ఉంటాడు. అతను హనుమంతునిపాడు మండలం వాలిచర్లలో ఉపాధి కూలీగా జాబ్ కార్డు పొంది పని చేసినట్లు దొంగ మస్టర్ వేయించుకుని రూ.1.18 లక్షలు ఉపాధి నిధులు స్వాహా చేశాడు. సత్యహరిశ్చంద్రుని పక్కంటి వాడిని అని చెప్పుకునే హెచ్‌ఎంపాడు ఎపిఓ అవినీతి కూడా ప్రజా వేదికలో బట్టబయలైంది. వైసీపీ నాయకుల అడుగులకు మడుగులొత్తే ఆ ఏపిఓ అవినీతి పై పూర్తి స్థాయి విచారణ జరగాల్సి ఉంది. జిల్లా స్థాయి ఉపాధి దళారులు పీసీపల్లిలో ఉండడంతో అక్కడ అవినీతికి అరువులు చాచింది. గతంలో జరిగిన ఉపాధి అవినీతి పై విజిలెన్స్ విచారణ జరిగింది. విజిలెన్స్ అధికారులను సైతం ఉపాధి దళారులు మేనేజ్ చేయడంతో ఆ విచారణ అటకెక్కింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధి అక్రమాల పై పీడీ జోసఫ్ కుమార్ అక్రమాల పై దృష్టి పెట్టడంతో ఉపాధి అక్రమార్కుల పై వేటు పడుతోంది. హనుమంతునిపాడు మండలంలో ఉపాధి నిధులతో సిసి రోడ్డు వేయకుండానే వేసినట్లు చూపి రూ.5 లక్షల నిధులు గాయంవారిపల్లెలో స్వాహా చేశారంటే అప్పటి అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కూలీలకు పని కల్పించాల్సిన అధికారులు వారే ఉపాధి కూలీలమంటూ జాబ్ కార్డులు సంపాదించి లక్షల్లో ఉపాధి నిధులు స్వాహా చేస్తున్నారు. ఒక్కో టిఏ ఏడాదికి రూ.20 లక్షల వరకు సంపాదిస్తున్నారనే ఆరోణలున్నాయి. కనిగిరి ప్రాంతంలో పని చేసే ఏపిఓలు, టిఏలు, విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్నారు. కనిగిరిలో వారు నిర్మించే భవనాలకు ఉపాధి భవనాలు ఎలా ఉన్నాయో చూడండి అంటూ స్థానికులు చురకలు వేస్తున్నారు.

**బుర్రా దారిలో ఉద్యోగులు :** మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తన పదవీ కాలంలో రూ.10 కోట్ల మేర ఉపాధి నిధులతో రోడ్లు మంజూరు చేయించారు. ఆయనే కాంట్రాక్టర్ అవతారమెత్తి కొన్ని పనులు నామమాత్రంగా చేయగా మరికొన్ని చోట్ల పనులు చేయకుండానే పనులు చేసినట్లు చూపి బిల్లులు చేయించుకున్నారు. కంచే చేను మేసిన చందంగా ఉపాధిలో బుర్రా భారీ అవినీతికి పాల్పడడంతో మనల్ని ఎవరు ఏం చేస్తారులే అన్న ధీమాతో ఉపాధి సిబ్బంది ఉన్నారు. మరీ బరితెగించారు. దీంతో కనిగిరి ప్రాంతంలో ఉపాధి హామీ అధికారుల అవినీతి హద్దే లేకుఊడా పోయింది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అక్రమాలను సహించమని గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాల అమలు పై పర్యవేక్షిస్తానని చెప్పడం వల్ల అధికారుల్లో ఇకనైనా మార్పు వస్తుందా అనే చర్చ జరుగుతోంది.

# ప్రశాంతంగా ముగిసిన పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

**పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడంలో**
**అధికారుల పనితీరు అభినందనీయం**
**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)



పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ఎలాంటి అవకతవకలకు, అనుమానాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. గత 10 రోజులుగా నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఉదయం ఐదు గంటల నుండి ప్రారంభమైన ఈ దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు ముందుగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ, నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించినట్లు, ప్రకాశంలోని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన పరీక్షలను పటిష్ఠ బందోబస్తు మధ్య, సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించామన్నారు. చివరి రోజు పరీక్షలకు 430 అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఇందులో 226 మంది అభ్యర్థులు ఫైనల్ రాత పరీక్షలకు అర్హత సాధించారని తెలిపారు. గత నెల 30న ప్రారంభమైన ఈ పరీక్షలకు (తరువాయి 4లో...)

# పేదలైన చెంచులకు సేవ చేయడం భగవంతునికి సేవ చేయడమే

**రాష్ట్ర చరిత్రలో మొదటిసారి చెంచు గూడేలకు విద్యుత్ వెలుగులు**
**త్వరలోనే వ్యవసాయ భూములకూ సోలార్ విద్యుత్**
**యర్రగొండపాలెం చెంచు గూడేలలో మంత్రి గొట్టిపాటి పర్యటన**
**జీవన ప్రమాణాల మెరుగు కోసం...**
**పనికి ఆహార పథకంలో ఇకపై చెంచులకూ భాగస్వామ్యం**
**మంత్రి గొట్టిపాటి పర్యటనతో**
**సంక్రాంతి ముందే వచ్చిందంటూ మురిసిన చెంచులు**




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 10)
నాగరిక సమాజానికి దూరంగా అడవి ప్రాంతాల్లో బతుకుతున్న చెంచుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంత్రి గొట్టిపాటి ప్రత్యేక చొరవతో... ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని చెంచు గూడేలలో అధికారులు విద్యుత్ వెలుగులు నింపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే మంత్రి గొట్టిపాటి., చెంచు కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లను ఇచ్చి... (తరువాయి 4లో...)

# పాడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి - డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)



పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మద్దిపాడు గ్రామంలో రైతు మద్దా శివరామకృష్ణ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాల్వలు, చెక్‌డ్యాంలు, పశువుల షెడ్డుల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఈ క్రమంలో జిల్లాకు 1131 షెడ్డులు మంజూరు అయ్యాయని చెప్పారు. వీటిలో 1040 షెడ్డులు ప్రారంభించామని, 474 షెడ్డులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి త్వరగా పూర్తి చేస్తామని, అవసరమైన వారికి కొత్త షెడ్డులను కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు. రెండు పశువులు ఉన్నవారికి రూ.1.15 లక్షలు, నాలుగు పశువులు ఉన్న వారికి రూ.1.85 లక్షలు, ఆరు పశువులు ఉన్న వారికి రూ.2.30 లక్షల విలువైన మినీగోకులం షెడ్డులను 90 శాతం రాయితీతో మూడు కేటగిరీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదే విధంగా కోళ్లు, గొర్రెలు, మేకల సంఖ్యను బట్టి వాటి పెంపకందార్లకు కూడా 70 శాతం రాయితీతో గోకులం షెడ్డులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రాబాబునాయుడు (తరువాయి 4లో...)



## పేదలైన చెంచులకు సేవ చేయడం
# భగవంతునికి సేవ చేయడమే



పేదలపై తన పక్షపాత ధోరణిని మరోసారి నిరూపించుకున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని గూడేలలో సుమారు 1750కు పైగా చెంచు కుటుంబాలు విద్యుత్ సౌకర్యం లేకుండా జీవిస్తున్న విషయం గతంలో మంత్రి గొట్టిపాటి దృష్టికి రావడంతో వెంటనే వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి చొరవతో అధికారులు చెంచు గూడేలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సౌకర్యాన్ని అందించారు.

**చెంచుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేలా....**

విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసిన యర్రగొండపాలెం పరిసర ప్రాంతాల్లోని చెంచు గూడేలను శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....



ఇప్పటికే సుమారు 956 చెంచు కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లను ఇచ్చినట్లు వివరించారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉన్న మరో 611 చెంచు కుటుంబాలకూ... త్వరలోనే సోలార్ విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. అదే విధంగా వ్యవసాయం చేసే చెంచులకు మరింత వెసులుబాటు కోసం వారి పొలాల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నాగరిక సమాజానికి దూరంగా అడవి ప్రాంతంలో వేట ఆధారంగా జీవనం సాగించే పేదలైన చెంచులకు ఇటువంటి సేవ చేయడం అంటే భగవంతుడైన మాధవునికి సేవ చేయడమే అన్నారు. అందరితో సమానంగా సమాజంలో గౌరవంగా జీవించే విధంగా... గిరిజనులను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. చెంచులు ఆర్థిక చేయూత సాధించేలా ఎన్ ఆర్ ఈ జీ ఎస్, పనికి ఆహార పథకంలో భాగంగా... ఇకపై వారికి కూడా పని దినాలను కేటాయిస్తామని తెలిపారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లానని.., దీనిపై సీఎం కూడా సానుకూలంగా స్పందించారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అన్ని విషయాల్లోనూ పేదలకు, ముఖ్యంగా గిరిజనులైన చెంచులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సమాజంలో మిగిలిన వారితో సమానంగా తలెత్తుకుని గౌరవంగా జీవించే విధంగా., వారి జీవన ప్రమాణం పెంచే విధంగా చెంచులను వెనక ఉండి నడిపిస్తామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**గూడేలలో పండుగ వాతావరణం...**

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సందర్శనతో చెంచు గూడేల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఒక వైపు మంత్రి గొట్టిపాటి ఆత్మీయ పలకరింపులు.. మరోవైపు విద్యుత్ వెలుగులతో... ఈ ఏడాది సంక్రాంతి తమకు ముందే వచ్చిందని చెంచులు ఆనందం వ్యక్తం చేశారు. జీవితాంతం తాము రుణపడి ఉంటామంటూ... మంత్రి గొట్టిపాటిని తమ సంప్రదాయ రీతుల్లో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఇన్చార్జ్ ఎరిక్సన్ బాబుతో పాటు పలువురు నేతలు, విద్యుత్ శాఖతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు







మొత్తం 5,345 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 3,256 మంది హాజరయ్యారని, ఇందులో 2,174 అభ్యర్థులు ఫైనల్ రాత పరీక్షకు ఎంపికయ్యారని తెలిపారు. ఈవెంట్స్‌ను ఎలాంటి అటంకాలు ఇబ్బందుల్లేకుండా పారదర్శకంగా మరియు సాంకేతిక పరిజ్ఞానం నిపుణుల సహకారంతో ప్రశాంతంగా నిర్వహించామని, దేహదారుఢ్య పరీక్షలు జరిగే సమయంలో అభ్యర్థులకు ఎలాంటి అరోగ్య సమస్యలు తలెత్తినా.. తక్షణమే ప్రథమ చికిత్స అందించేందుకు మైదానంలో వైద్యులను, వైద్య బృందాన్ని నింతరం అందుబాటులో ఉంచామన్నారు. దేహదారుఢ్య పరీక్షలను ప్రశాంతంగా విజయవంతం చేసినందుకుగాను పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ఇతర విభాగాల సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ముఖ్యంగా ఈ పరీక్షలను పారదర్శకంగా



నిర్వహించడంలో అధికారుల పనితీరు అభినందనీ యమన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులంతా నిబద్ధతతో ఒక ప్రణాళిక ప్రకారం చదివి ఉద్యోగం సంపాదించాలన్నారు. ఈ ఈవెంట్స్ లలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, పిటిసి డిఎస్పీ మాధవరెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్‌రావు, ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, డీటీసీ సీఐ ఎస్‌కే షమీముల్లా, పిటిసి సిఐ శ్రీనివాసరరావు, ఆర్ఐలు మనోహర్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, షేక్ ఖాసీం, ఎస్ఐలు, డీపీఓ, మెడికల్, పిఈటి, ఐటీ కోర్ టీమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం









లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులను ప్రోత్సహించి వారికి అవసరమైన పెడ్డుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సంక్రాంతి అంటేనే పశువుల పండుగ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే సంక్రాంతిలోపే వీటిని అందుబాటులోకి తెచ్చే చర్యలలో భాగంగా ఈ నెల 10, 11, 12 తేదీలలో పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు. పాడి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గతంలోనూ రైతులకు సైలేజ్ గడ్డిని అందించిందని ఆయన గుర్తు చేశారు. పశువుల షెడ్డులు నిర్మించుకునే స్థలం లేనివారికి వాటిని నిలిపి ఉంచేలా పశువుల హాస్టళ్లను ఏర్పాటు చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. స్వయం శక్తితో ఎదిగేవారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జె.డి. బేబీరాణి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, డి.పి.ఓ. వెంకట నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, తహశీల్దార్ సుజన్ కుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో సైడు కాల్వలు అవసరమైన వీధులను వారు పరిశీలించారు.

# గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచని పల్లెలు

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 10)**

గత ప్రభుత్వంలో అభివృద్ధికి పల్లెలు నోచుకోలేదని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత వివిధ శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు రైలు పట్టాలు లాంటి వారని ఒకరికి ఒకరు సహకరించుకోవాలి అని తద్వారా నియోజకవర్గంలో అభివృద్ధి సాధించవచ్చన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని కానీ ఇప్పటి ప్రభుత్వం ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తుందని గమనించాలి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు సర్పంచులకు తగిన గౌరవం ఇవ్వాలని సూచించారన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచులను పూచిక పుల్లగా తీసివేసి ఒక్క రూపాయి కూడా సర్పంచులకు ఇవ్వలేదన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వం సర్పంచులకు తగిన నిధులు విడుదల చేసిందన్నారు. సర్పంచులు కూడా ఆ నిధులను మొదటిగా త్రాగునీరు, శానిటేషన్, జంగల్ క్లియరెన్స్‌లకు వాడాలని, మిగిలిన నిధులను గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు కష్టపడి పని చేసి ఈ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీలు పాల్గొన్నారు.





## పేదలకు దుప్పట్లు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 10)**

ఎస్‌సివికె నిలయం సీవీఎన్ రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రీడింగ్ రూమ్ ఆవరణలో శుక్రవారం పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ బాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కోశాధికారి ప్రగల్లపాటి మల్లికార్జున రావు, జాయింట్ సెక్రటరీ మసాని మోహన్ రెడ్డి, గుంటక వెంకట రెడ్డి, ఆర్ కె జి నరసింహం, వెన్నా వెంకట రెడ్డి, మద్దాల లక్ష్మి వెంకట నాగ కృష్ణ రావు, యక్కలి రమేష్, పఠాన్ హుస్సేన్ ఖాన్, ఎం. మల్లికార్జున రావు, రెడ్డి సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, సూరే వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీనివాస మూర్తి,, కుందూరు వెంకటేశ్వర రెడ్డి, తాళ్లపల్లి ఆదినారాయణ, దొడ్డ వేణుగోపాల్ రెడ్డి, కంది కొండారెడ్డి, మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా గ్రందే వెంకట సత్యనారాయణ



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 10)**

శ్రీ గొౌడ్రాలి కొండ తిరుమలనాథ స్వామి వద్ద జరిగిన సమావేశంలో పెద్దారవీడు మండల ఆర్యవైశ్య సంఘం, మండల అధ్యక్షులుగా ఏనుగుదిన్నెపాడు గ్రామానికి చెందిన గ్రందే వెంకట సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా గ్రంథే వీరభద్రరావు మరియు ఆర్యవైశ్య సంఘ నాయకులు గజ్వేల్లి వెంకటేశ్వర్లు, సుగ్రీవు లక్ష్మీ కాంతారావు, గ్రందే శ్రీశైలం, తడికమళ్ళ ప్రసాదరావు, గజ్వల్లి ఆంజనేయులు, ఊటుకూరి మల్లికార్జున్ రావు, గజ్వల్లి అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 10)**

ఈ నెల 11న రెండవ శనివారం సందర్భంగా 33 కెవి భీమవరం ఫీడరు టీ కటింగ్ , మరమ్మత్తుల కారణంగా ఉలవపాడు మండలంలోని సబ్ స్టేషన్ పరిధిలో ఉలవపాడు, భీమవరం, చాకిచెర్ల, రామాయ పట్నం, అలాగాయపాలెం, కరేడు సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు సరఫరా ఉదయం 8 :00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిలుపుదల చేయబడుతుందన్నారు. ఉలవపాడు మండల పరిధిలోని ప్రజలందరూ సదరు విషయాన్ని గమనించి కరెంటు డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు తెలిపారు.

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న టీడీపీ నేతలు అభినందించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలు తీసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులను రాష్ట్ర మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభినందించి ప్రశంసించారు. నెల్లూరు గాంధీ నగర్ పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతులు మీదుగా శుక్రవారం ఏకాదశి పర్వదినం పునస్కరించుకుని సభ్యత్వం అందుకున్నారు. మనుబోలు మండల పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్జినేని మస్తాన్ నాయుడు, కర్యావుల మధు నాయుడు, సాని వెంకటరమణయ్య , సూరిశెట్టి నాగేశ్వరరావు, దండు చంద్రశేఖర్ రెడ్డి శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారిలో ఉన్నారు.

# రంగనాథ స్వామి ఉత్తర ద్వార దర్శనం పూర్వజన్మ సుకృతం

రంగడిని దర్శించుకున్న
మంత్రి నారాయణ సతీమణి రమాదేవి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)**

నెల్లూరు నగరంలోని పెన్నా నది తీరంలో వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామివారిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఆమె కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున రంగనాథ స్వామిని వైకుంఠ ద్వారం గుండా దర్శనం చేసుకునేందుకు విచ్చేసిన ఆమెకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామిని దర్శించుకున్న ఆమె వైకుంఠ ఏకాదశి సందర్భంగా రంగనాథ స్వామినీ ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# కార్పొరేషన్‌లో వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)**

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను శుక్రవారం నిర్వహించారు. సంబరాల్లో ముఖ్య అతిథిలుగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ సూర్య తేజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని రకాల సంప్రదాయక ఏర్పాట్లతో నెల్లూరు నగర పాలక సంస్థ ప్రాంగణంలో సంక్రాంతి వైభవం ఉట్టిపడుతోందని తెలిపారు. ముఖ్యంగా భవిష్యత్ తరాల వారికి మన సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, మన పండుగలు గుర్తుండేలా ప్రతి ఏటా నగరపాలక సంస్థ కార్యాలయంలో అద్భుతమైన అలంకరణలను ఏర్పాటు చేసి, పండుగను అత్యంత శోభితంగా అధికారులు, సిబ్బంది అందరితో కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. మన పిల్లలకు సంక్రాంతి భోగి కనుమ పండుగల విశిష్టతను తెలియజేసి పండుగలో భాగమైన భోగి మంటలు, గొబ్బెమ్మలకు పూజలు, కోలాట ప్రదర్శనలు, రంగవల్లుల అలంకరణలు, హరిదాసు వేషధారణ, సాంప్రదాయ దుస్తులు వంటి వాటిని పరిచయం చేస్తూ తర్వాతి తరాలకు పండుగను తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మేయర్ వెల్లడించారు. సంబరాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, గంగిరెద్దుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యాలయ ప్రాంగణంలో భోగిమంటలను మేయర్ కమిషనర్ వెలిగించారు. డిజే పాటలకు సిబ్బంది చేసిన నృత్యాల్లో మేయర్, కమిషనర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో నగర పాలక సంస్థ అన్ని విభాగాల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఎక్కడా...?




పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు,
గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు చొప్పున నివేశిత స్థలాలు ఇవ్వాలి
ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున నగదు మంజూరు చేయాలి
ఒంగోలు నగరంలో ఇంటి స్థల మంజూరు పత్రాలు ఇచ్చిన
22వేల మంది లబ్ధిదారులకు పొజిషన్ చూపాలి
ఈ పాటికే నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి
సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మహాధర్నాలో వక్తలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా అర్హులైన పేదలకు ఇస్తానన్న నివేశిత స్థలాలను వెంటనే మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితుల పిలుపు మేరకు పేదలకు నివేశిత స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేదలకు సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా సముతుల ఆధ్వర్యంలో శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ. 1.80 లక్షల స్థానంలో రూ. 4 లక్షలు ఇస్తానని పేర్కొన్నారు అన్నారు. ఇచ్చిన హామీ మేరకు జిల్లాలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నివేశిత స్థలం ఇవ్వాలని, అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలవంతున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు నగరంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో అగ్రహారం, వెంగముక్కపాలెం వద్ద 430 ఎకరాలను ఎకరాకు రూ. 30 లక్షల వంతున భూమిని కొనుగోలు చేసి ఒంగోలు పట్టణంలోని 22 వేల మంది పేదలకు నివేశిత స్థల అర్హత పత్రాలను అందజేశారు అన్నారు. అయితే ఏ ఒక్క లబ్ధిదారునికి పొజిషన్ చూపలేదన్నారు. దీంతో ఒక నిర్మాణం కూడా జరగలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 22,000 మంది అర్హులకు రెండు సెంట్లు చొప్పున నివేక్షిత స్థలాల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల వంతున మంజూరు చేయాలని అన్నారు. అనర్హుల పేరుతో లబ్ధిదారుల లిస్టును రద్దు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమన్నారు. లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. అలాగే గత 20 సంవత్సరాలుగా సరళ దేవి నగర్ లో, గత 12 సంవత్సరాలుగా కార్మిక నగర్ లో, గత 18 సంవత్సరాలుగా దత్తాత్రేయ కాలనీలో నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. అలాగే పేదలు సూచించే ప్రాంతాలలో మౌనిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు చంద్రబాబు నాయుడు కట్టుబడి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైందన్నారు. నిత్యవసర వస్తువులు తగ్గించాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రాథమిక ఆదేశిక సూత్రాలలో పొందుపరిచిన ప్రతి ఒక్కరికి ఇల్లు, కూడు, గుడ్డ, ఉపాధి అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మద్యం సేవించేవాడు దోపిడీకి గురి అవుతుంటే, మద్యం అమ్మేవాడు విలాసవతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. అలాగే ఓటు వేసేవాడు మురికి కోపాలలో కునారిల్లుతుంటే ఓట్లు వేయించుకొని అధికారులకు ఇచ్చిన వ్యక్తి ప్రజలను గాలికి వదిలేస్తున్నారన్నారు. నేటికీ ఎక్కువ భాగం ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు ఇల్లు లేక సంచార జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్కు సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే నరసయ్య, ఆర్ రామకృష్ణ,సయ్యద్ మౌలాలి, పి. ప్రభాకర్, యం.విజయ, ఎస్ రావమ్మ,ఆర్.లక్ష్మి,జి పి రామారావు,ఎస్.కె.వై. పెదమస్తాన్,బాల్ రెడ్డి, యస్. డి.సర్దార్,గద్దల రవి,ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామశ్రీనివాసరావు, యం.ఏ.సలార్, లక్ష్మయ్య, కైలా అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జేఎల్ఎంకు ప్రమోషన్ ఇవ్వాలి

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 10)**

తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం తరపున డిఈ ఎం నాగేశ్వరావుకు సమస్యలపై మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఏఎల్ ఏమో కు రెగ్యులేషన్ ఆర్డర్ ఇప్పించవలసిందిగా, ఇవ్వని ఇంక్రిమెంట్లు, టీఏ బిల్స్, బయోమెట్రిక్ విధానము నుంచి సడలించాలని అలాగే ప్రమోషన్ కూడా ఇప్పించవలసింది కూడా , కాంట్రాక్టర్ రెగ్యులర్ చేయవలసిందిగా, పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్స్ ను ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంతోషమే దేవుడిని కోరుకునేది

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
ముక్కోటి ఏకాదశి సందర్భంగా వినుకొండలో
జీవీ, మక్కెన ప్రత్యేక పూజలు







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 10)**

పల్నాడు ప్రాంతం, రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని, ప్రజలు సంతోషంగా ఉండాలనే తాను ఎప్పుడూ ఆ భగవంతుడుని కోరుకుంటానని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రజలందరూ బాగుండి మన సంస్కృతి, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలన్నదే తన ప్రార్థనగా ఉంటుందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వినుకొండ శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామునే ఆలయానికి వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు జీవీ, మక్కెనకు స్వాగతం పలికారు. అర్చకులు వేదాశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ముక్కోటి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవీ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి చాలా పవిత్రమైన, విశేషమైన రోజు అని, వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకునే రోజు అని తెలిపారు. పర్వదినం రోజున స్వామిని దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ రోజు స్వామివారిని దర్శించుకుంటే విశేషంగా ఆశీస్సులు ఇస్తారని భక్తుల నమ్మకమని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం సహా వైష్ణవాలయాల్లో విశేషంగా పూజలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడికి భక్తులు భారీగా తరలివచ్చారని, వారందరి కోరికలు నెరవేరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. వినుకొండ ప్రాంత అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి శక్తివంచన లేకుండా పాటుపడతానని తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# రంగనాథస్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి
ఆనం రామనారాయణరెడ్డి
వైకుంఠ ఉత్తరద్వారంలో స్వామిని దర్శించుకోవడం మహదానందం
రాష్ట్ర ప్రజలందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)**

నెల్లూరులో ఎంతో ప్రాశస్త్యం గల చారిత్రాత్మక ఆలయమైన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించి శ్రీ రంగనాథస్వామిని ఉత్తరద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రికి వేదపండితులు ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనస్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంగనాథస్వామి ఆలయంలో గతంలో రకరకలా రంగులు వేశారని, వీటిని తొలగించి గతంలో ఉన్న పురాతన రాతి కట్టడంగానే ఉండేలా చర్యలు చేపడ్తామని చెప్పారు. మంత్రి నారాయణ, ఎంపీలు వేమిరెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డితో చర్చించి ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఆలయ గర్భగుడిలో కూడా కొన్ని పనులు చేయించాలని గమనించినట్లు చెప్పారు. వేద పండితుల సలహాలు, ఆగమశాస్త్రం మేరకు శ్రీ రంగనాథస్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని తమ తల్లి పేరుతో తమ కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం, స్వామిని ఉత్తరద్వారంలో దర్శించుకోవడం మహదానందం, అదృష్టంగా మంత్రి చెప్పారు. మంత్రి వెంట దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషన్ జనార్దన్‌రెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.



### రంగనాథస్వామిని దర్శించుకున్న ఎంపీ మాగుంట, ఎస్పీ కృష్ణ కాంత్

శ్రీ తల్పగిరి రంగనాథ స్వామిని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ దంపతులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి ఆనం సమక్షంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలతో వీరిని ఆశీర్వదించారు.





# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)

వైకుంఠ ఏకాదశి సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి శ్రీవారి, అమ్మవారి ఉత్తర ద్వార దర్శనం భాగ్యం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రకాశం జిల్లా రాష్ట్ర ప్రజలు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖ, సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నట్టు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఆస్థాన అర్చకులు శ్రీమాన్ వెంకటహరి కుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారి మహామండపం నందు సామూహిక శ్రీ సత్యన్నారాయణ వ్రతములు వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం ఏకాదశి పునస్కరించుకొని శ్రీ వారి మండలంలో గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, పాశురం సమర్పణ, తిరుప్పావై, విష్ణు సహస్ర నామ పారాయణం భక్తుల సహకారంతో నిర్వహించారు. అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, హరికృష్ణ శర్మ భక్తులకు అందజేశారు. ఉభయ దాతలు ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు.




## బాగా చదవండి పరీక్షలకు సిద్ధం కండి




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 10)

డిసెంబర్ 22న జరిగిన 10వ తరగతి పరీక్ష విజేతల అభినందన సభ చీమకుర్తిలోని గౌతమీ డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ మోడల్ పరీక్షలో మండల స్థాయిలో మొదటి ర్యాంకు దేవరపాలెం హైస్కూల్ కి చెందిన బాల మణికంఠ (మొదటి ర్యాంకు), ఎన్ చరణ్ రెండవ ర్యాంక్, నారాయణ స్కూల్‌కి చెందిన జి జాహ్నవి, మూడవ ర్యాంక్ లిటిల్ స్టార్ స్కూల్‌కి చెందిన ఎన్ ఆర్యకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, యుటీఎఫ్ మండల కార్యదర్శి చలువాది శ్రీనివాసరావు, మండల నాయకులు పర్వతం వెంకటేశ్వర్లు , ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవరాజు చేతుల మీదగా సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. అంతేగాక మండలాలంలోని 8 స్కూల్స్ నుండి ఈ ఎగ్జామ్స్ లో పాల్గొనిన వారిలో స్కూల్ 123 ర్యాంక్‌లు సాధించిన వారికి కూడా ఈ సర్టిఫికెట్ లు అందచేయటం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఒకవైపు పోరాటాలు నిర్వహిస్తూనే మరోవైపు విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ఇటువంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బ్లడ్ డొనేషన్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో సేవా ,స్నేహ భావాలు పెంపొందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. యుటీఎఫ్ మండల కార్యదర్శి చలువాది శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకి పబ్లిక్ ఎగ్జామ్స్ పట్ల అవగాహనను తెలిపారు. యుటీఎఫ్ చేస్తున్న సామాజిక సేవల గురించి తెలిచేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి. దేవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ కుమార్, యుటీఎఫ్ మండల కార్యదర్శి చలువాది శ్రీనివాస్ , మండల నాయకులు పర్వతం వెంకటేశ్వర్లు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జె ప్రవీణ్ కుమార్, సహాయక కార్యదర్శి ప్రసాద్, మండల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో వెనుకబడిన గ్రామాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 10)

కనిగిరి మున్సిపాలిటీలోని 11వవార్డు కాశిరెడ్డి నగర్ కాలనీ యానాదులు నివాస ప్రాంతాల్లో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ శనివారం పర్యటించి అక్కడి ప్రజల సమస్యల్ని క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాలు, కొత్త విద్యుత్ దీపాలు, మరియు మంచినీటి సౌకర్యం, పూర్తిస్థాయిలో అందిస్తున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు పెరిగి విష పురుగులు వస్తున్నాయని ఫిర్యాదు చేయగా వెంటనే చెట్లను తొలగించి, దగ్గరలో ఉన్న స్మశాన వాటిక ప్రాంతంలో కూడా చెట్లను తొలగించి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వారి నివేశ స్థలాల వద్ద ఉన్న చెట్లను కూడా తొలగించి రోడ్డు మరమ్మత్తుల పనిగా మట్టి తోలించి గుంతలు పూడ్చే విధంగా పనులు చేపట్టే విధంగా చేయాలని చైర్మన్ సూచించారు. ఈ ప్రాంతంలో నీటి సౌకర్యం లేక ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడే పరిస్థితులలో నీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రూ. 25 లక్షల నిధులతో బోరు నీటిని పైపులు ద్వారా అందివ్వడం వలన నీటి సమస్య తీరిందని అలాగే ట్యాంకర్ల బాధ తప్పిందని అలాగే మున్సిపాలిటీ పరిధిలోని వెనుకబడిన ప్రాంతాలను గుర్తిస్తూ వాటి అభివృదే ధ్యేయంగా పనిచేస్తున్నామని, అన్ని ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు , వార్డు అడ్మిన్ సునీల్ కుమార్, ఎమినిటీ కార్యదర్శి షంషీర్, పారిశుధ్య మేస్త్రి ర త్తయ్య ఆ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబుకు రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

### అవార్డు అందజేసిన రోటరీ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)

రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ డిస్ట్రిక్ట్ 315 జీరో ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఒకేషనల్ అవార్డు పేరుతో వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురిని సత్కరించారు. ఇందులో భాగంగా ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబును రోటరీ క్లబ్ వోకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన ఈ అవార్డును డిస్టిక్ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గాయకుడిగా ,జర్నలిస్టుగా, న్యూస్ యాంకర్‌గా సమాజంలోని అనేక సమస్యల పట్ల మానవతా కోణంలో స్పందిస్తూ తనదైన శైలిలో చైతన్యం పరుస్తున్న శరత్ అభినందనీయుడని అన్నారు. ఇటీవల యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్న నేపథ్యంలో ఒక మంచి గీతాన్ని విలువరించి తన వంతు బాధ్యతను నెరవేరుస్తున్నాడని పేర్కొన్నారు. సమాజంపై నిబద్ధతతో సామాజిక నిబద్ధతతో వ్యవహరిస్తున్న షరతుకు అవార్డు అందజేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సమాజంలో వారివారి రంగాలలో నిష్ణాతులైన పలువురిని ఒకేషనల్ అవార్డుతో సత్కరించుకోవటం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్విజ్ విద్యాసంస్థల చైర్మన్ నిడమనూరి నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్ బండారు లక్ష్మీనారాయణ,కోశాధికారి కోగంటి గోపాలకృష్ణ, క్లబ్ ఒంగోలు సెంట్రల్ డిస్ట్రిక్ట్ 3150 ప్రెసిడెంట్ మాకినేని మురళీకృష్ణ, సెక్రటరీ నర్రా సురేంద్రబాబు, ట్రెజరర్ తాళ్ల రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## అర్బన్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు




(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 10)

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల అనుసారం కంభం పట్టణంలో వేగవంతంగా సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుంది. ఇందులో భాగంగా అర్బన్ కాలనీ మొదటి లైన్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కంభం పట్టణ అధ్యక్షుడు మాధవ మూర్తి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూరుల్లా ఖాద్రి 60 బూత్ ఇంచార్జ్ గుర్రం వెంకట రాజు, 61వ బూత్ ఇంచార్జ్ జెడి బాబు, అత్తర్ హుస్సేన్(దాదా), ఖాదర్ హుస్సేన్, చమన్, జూనియర్ ఎన్టీఆర్ గౌస్, కాకర్ల పెద్ద పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుపై దాడులు ఒకరు అరెస్టు

### 23 క్వార్టర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్న కంభం ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 10)

అర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామంలో గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ప్రోహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వై సుబ్బారెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని నుండి వద్ద నుండి 23 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. అదేవిధంగా బెల్ షాపు కేసులు నిర్వహించిన నమోదు కాబడిన ముగ్గురు వ్యక్తులపై అర్ధవీడు తహసీల్దార్ బైండోవర్ చేయడం జరిగింది. భవిష్యత్తులో ఎటువంటి మద్యం అమ్మకాలు నిర్వహించినట్లయితే వారిపై అపరాధ రుసుముగా 2 లక్షల రూపాయల అపరాధ రుసుము విధించబడును అని సదరు బైండోరు కాబడిన వ్యక్తులకు తహసీల్దార్ తెలిపారు.

## డ్రైనేజీలో పూడిక తీత తొలగింపు








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 10)

మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ రాజమ్మ , పంచాయతీ కార్యదర్శి ఏ .అంజయ్య ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో డ్రైనేజీలు పూడికతీత కార్యక్రమం నిర్వహించారు. ఈ పూడిక తీతలో వచ్చిన చెత్తాచెదారాన్ని శుక్రవారం రోజున ట్రాక్టర్ ద్వారా దూర ప్రదేశానికి తరలించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మేడిద. రాజమ్మ, పంచాయతీ కార్యదర్శి ఏ .అంజయ్య, సచివాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ద్వారం నుంచి దర్శించుకున్నారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. శ్రీవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే సోమిరెడ్డి.



## సంక్రాతి సంబరాల్లో కమీషనర్ కె వెంకటేశ్వరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)

ఒంగోలు నగరంలో సచివాలయ సిబ్బంది, ఒంగోలు నగర పాలక సంస్థ కార్పొరేషన్ ఆవరణలో నిర్వహించిన సంక్రాతి సంబరాలు కార్యక్రమంలో కమీషనర్ కె వెంకటేశ్వరావు, నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతతో కలిసి పాల్గొన్నారు. ఈ సంక్రాంతి సంబరాలలో భాగంగా, సచివాలయ సిబ్బంది నిర్వహించిన ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ , లెమన్ స్పూన్ ఆటలలో సిబ్బంది , మెప్మా సిబ్బంది అందరు చాల ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విజేతలకు మేయర్ , కమీషనర్ బహుమతులు అందజేశారు. సచివాలయ, మెప్మా సిబ్బంది వారి డాన్సులు , పాటలతో సంక్రాంతి సంబరాలను చాల ఉత్సాహంగా నగరపాలక సంస్థ సిబ్బంది తో కలిసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు, మేయర్ గంగాడ సుజాత సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరు నగరంలో ఘనంగా ప్రారంభమైన గో కలర్స్ షోరూం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)

నెల్లూరులో శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చే ఘనంగా గో కలర్స్ షోరూం ప్రారంభమైంది. మహానగరాలకు ధీటుగా అంగరంగ వైభవంగా నూతన కలెక్షన్లచే సరికొత్త డిజైన్లతో కస్టమర్లకు, ప్రజలకు అందుబాటు ధరలలో వాళ్లకు మెచ్చే వెరైటీలతో నూతనంగా సరిదిద్దుకున్న గో కలర్స్ షాపింగ్ మాల్. ఈ షాపింగ్ మాల్‌లో అందరూ మన ఈ సంక్రాంతి పండగకు షాపింగ్ చేసి వీరి యొక్క డిజైన్స్, వెరైటీలను ఆదరిస్తారని కోరుకుంటున్నాని ఆమె తెలిపారు. నెల్లూరు ప్రజలందరూ భోగి కనుమ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మా ఈ నూతన ఇంకా ప్రారంభమైన గోకర్స్ షోరూమ్ ను ఈ షో రూమ్‌కి విష్ చేసి అందరూ మమ్మల్ని ఆదరించాలని కోరుకుంటున్నామని కార్యనిర్వాహకులు తెలిపారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల ఆర్థిక చేయూత

### మరణించిన సహోద్యోగి కుటుంబానికి పోలీసులు అండగా నిలవడం అభినందనీయం

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)

మార్కాపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ 11.11.2024న వివిధ కారణాల వలన మరణించిన వేముల మస్తాన్ తల్లి వీరమ్మకి 2009 బ్యాచ్‌కు చెందిన పోలీసులు తమ వంతు సాయంగా సేకరించిన లక్ష రూపాయల నగదును శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని, ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని ఎస్పీ గారు అన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంకు అన్ని చర్యలు తీసుకొని వారికి అన్ని విధాల పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. మరణించిన తమ సహోద్యోగుల కుటుంబాలకు పోలీసులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్ పోలీసులు, అతని కుటుంబ సభ్యులు వేముల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి తరహా ఘటనలు జరగకుండా భవిష్యత్‌లో

# ఉమ్మడి ప్రణాళికతో పటిష్ట చర్యలు



**ఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ**
**సీఎం చంద్రబాబు సత్వర చర్యలు చేపట్టారు**
**బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలిచారు**
**సీఎం ఆదేశాలతో క్షతగాత్రులందరికీ శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం చేయించాం**
**ఘటనకు కారకులుగా భావించిన వారిపై ఇప్పటికే చర్యలకు ఆదేశించిన సీఎం**
**తిరుపతి ఘటన విచారణకు మంత్రివర్గ ఉపసంఘం**
**విచారణ నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం**
**హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**
**దేవాదాయశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం**
**పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)

భవిష్యత్‌లో తిరుపతి తరహా ఘటనలు జరగకుండా టిటిడి, దేవదాయశాఖ, జిల్లా యంత్రాంగం ఉమ్మడి ప్రణాళికతో పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తిరుపతిలో ముక్కోటి ద్వార దర్శన ఏర్పాట్లలో భాగంగా టోకెన్ల కేటాయింపు క్యాల్కెన్ వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు దుర్మరణం చెందడం దేశ ప్రధాని మొదలు అందరిని కలచి వేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బాధిత కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. ముక్కోటి ద్వారదర్శన క్రమంలో ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధితులకు అండగా నిలిచేందుకు తనను, హెూంమంత్రి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ప్రత్యేకంగా పంపి పరిస్థితులు చక్కదిద్దామని ఆదేశించారన్నారు. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎం కారణాలను ఆరాతీసి బాధ్యులైన ఒక ఐఎఎస్, ఐపిఎస్ స్థాయి అధికారులను బదిలీ చేయగా, డిఎస్పీ, టీటీడీ డైరెక్టర్ స్థాయి అధికారిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. బాధితులను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు పరామర్శించి ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పామని, క్షతగాత్రులను పరిశీలించి వారు సత్వరం కోలుకునేలా మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించినట్లు చెప్పారు. తొక్కిసలాటలో 35మంది గాయపడగా, సుమారు ఒకటిన్నర గంట పాటు సీఎం చంద్రబాబు క్షతగాత్రులను పరిశీలించి వారి ఆరోగ్యపరిస్థితి, యోగక్షేమాలు తెలుసుకుని పరామర్శించినట్లు చెప్పారు. దుర్మరణం చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు, తీవ్రగాయాల్కెన వారికి 5 లక్షలు, స్వల్పగా యాల్కెన వారికి 2 లక్షల చొప్పున ప్రభుత్వ సాయంగా అందించినట్లు చెప్పారు. ఆరు మృతదేహాలకు పోస్టుమార్టం జరిపించి వారి స్వస్థలాలకు పంపినట్లు చెప్పారు. వీరిలో నలుగురు మన రాష్ట్రానికి చెందినవారు కాగా ఒకరు కేరళ, మరొకరు తమిళనాడు రాష్ట్రానికి చెందినవారుగా మంత్రి చెప్పారు. తిరుపతి విష్ణునివాసం వద్ద ఏర్పాటు చేసిన క్యాల్కెన్ వద్ద షుగర్ లెవల్స్ తగ్గి ఓ మహిళ కళ్లు తిరిగి పడిపోవడంతో ఆమెను బయటకు తీసుకు వెళ్లే క్రమంలో టోకెన్లు ఇస్తున్నారని భావించిన భక్తులు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగిందన్నారు. ఆ మహిళను బయటకు తీసుకెళ్లే క్రమంలో ఒకవైపు తెరవాల్సిన గేటు..మరోవైపుకు తెరవడంతో ఈ తొక్కిసలాట జరిగిందన్నారు. తిరుపతిలో తొమ్మిది కేంద్రాల్లో 90 కౌంటర్లు ద్వారదర్శన టోకెన్ల కేటాయింపు కోసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**తిరుపతి ఘటనపై సంపూర్ణ విచారణకు ఉపసంఘం**

ఘటనపై సంపూర్ణ విచారణకు మంత్రివర్గ ఉపసంఘాన్ని సీఎం నియమిస్తూ ఆదేశాలిచ్చారని చెప్పారు. విచారణ పూర్తయిన వెంటనే ఇందుకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం, టీటీడీతో సమీక్షలు నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తామని మంత్రి చెప్పారు.

**ముఖ్యమంత్రి ఆదేశాలతో క్షతగాత్రులకు వైకుంఠ ద్వార దర్శనం**

తిరుపతి తొక్కిసలాట ఘటనలో క్షతగాత్రులకు ప్రత్యేక వైకుంఠ ద్వార దర్శనం కల్పించినట్లు మంత్రి చెప్పారు. క్షతగాత్రులందరూ తమకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం చేయించాలని సీఎంను కోరగా, స్పందించిన సీఎం క్షతగాత్రులందరికీ ప్రత్యేక ఏర్పాట్లు చేసి వైకుంఠ ద్వారం ద్వారా ఉత్తర ద్వార దర్శనం చేయించినట్లు చెప్పారు. మొత్తం 52 మందికి దర్శనం చేయించినట్లు చెప్పారు. తమకు మెరుగైన వైద్యం అందించి, వైకుంఠ ద్వార దర్శనం కల్పించిన సీఎం చంద్రబాబుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపి తమ సంతృప్తి వ్యక్తం చేసినట్లు మంత్రి చెప్పారు.


**హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**
**దేవాదాయశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం**

రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్న మంత్రి, దేవాదాయశాఖలో అనేక హామీలు నెరవేర్చినట్లు చెప్పారు. ప్రధానంగా గతంలో ధూపదీప నైవేద్యాలకు రూ.5వేలు ఇస్తుండగా 5400 ఆలయాల్లో ఒక్కొక్క ఆలయానికి ప్రస్తుతం రూ.10వేలు ఇస్తున్నామని, అర్చకులకు గతంలో రూ.10వేలు వేతనం ఇస్తుండగా తమ ప్రభుత్వం రూ.15వేలు ఇస్తుందని, వేద విద్యార్థులకు రూ.3వేలు సంభావన అందించి వేదవిద్యను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆలయాల్లో ఖాళీగా వేదపండితుల పోస్టులను వేదం చదువుకున్న విద్యార్థులతో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 1492 ఆలయాలకు త్వరలోనే పాలక మండళ్లను నియమిస్తామని, ఇందులో ఒక నాయీ బ్రాహ్మణుడు, బ్రాహ్మణులకు స్థానం కల్పించనున్నట్లు చెప్పారు. వేదాలు, ఆగమ శాస్త్రాలను తూచా తప్పకుండా పాటిస్తూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు, భక్తులకు భగవదానుగ్రహం కల్పించేందుకు తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి చెప్పారు.

## నిధులు దారి మళ్లింపుతో అభివృద్ధికి ఆమడ దూరంలో పంచాయితీలు

**కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు పూర్వ వైభవం**
**గ్రామాలే పట్టుకొమ్మలన్న మహాత్మాగాంధీ స్ఫూర్తితో ముందుకు**
**మంత్రి గొట్టిపాటి రవికుమార్**
**దోర్నాలలో గోకులం ప్రారంభం**
**సీసీ రోడ్లు, డ్రైన్లతో పాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 10)

గత వైసీపీ ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్ ను మంత్రి ప్రారంభించారు. అదే విధంగా పక్కనే ఉన్న.. అయినముక్కల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మోట్ల గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సిద్ధి మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రి గొట్టిపాటికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం మంత్రి గొట్టిపాటికి.. స్వామివారి శేష వస్త్రాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు....**

ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుతో పాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో... గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సర్పంచ్‌లను వేధించడమే గాక సంబంధిత శాఖ ఉద్యోగులపైనా ఒత్తిడి పెంచారని ఆరోపించారు. పంచాయితీలలో కనీస మౌలిక సదుపాయాలూ లేక గ్రామీణ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం... గ్రామ పంచాయితీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని మంత్రి స్పష్టం చేశారు. అందుకే పంచాయితీల నిధులను... సంబంధిత గ్రామాల అభివృద్ధికే కేటాయిస్తున్నట్లు ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో... పంచాయితీలన్నీ మళ్లా పూర్వ వైభవం వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకూ... నగరాల్లో ఉండే విధంగా మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో పాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో పెద్ద పడిపూజ నిర్వహించిన బైరెడ్డి, దారపనేని





(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 10)

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, చిమట కార్తీక్ స్వామి వేద మంత్రాలతో అయ్యప్ప స్వామి దేవస్థానం దద్దరిల్లేలా పెద్ద పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. మొట్టమొదటిగా విఘ్నేశ్వర స్వామి పూజతో మొదలుపెట్టి, సుబ్రహ్మణ్య స్వామి, మాళికాపుర మాత, నాగదేవత లకు ఘనంగా వేద పండితుల వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాథుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) పర్యవేక్షణలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా పెద్ద పడిపూజ కార్యక్రమం ఆద్యాతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. అయ్యప్ప స్వామి దేవస్థానంలో 18 మెట్లకు ప్రతి మెట్టుకు పడిపూజ వెలిగించి స్వామివారి కృపకు బైరెడ్డి, దారపనేని పాత్రులయ్యారు. పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించుటకు అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు బైరెడ్డి జయరామిరెడ్డి ఉదయం అల్పాహారం భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా, మన్నం రమణయ్య, ఓగూరి ఏడుకొండలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# నగరంలో పర్యటించిన కమీషనర్ వెంకటేశ్వరరావు అభివృద్ధి పనులు పరిశీలన









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)**

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు తమ రోజు వారి పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 3వ శానిటేషన్ డివిజన్ నందు జరుగుతున్న శానిటరీ వర్కర్స్ యొక్క హాజరును పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా, కమీషనర్ కె వెంకటేశ్వర రావు ప్రతి ఒక్క శానిటరీ వర్కర్ తప్పనిసరిగా నగర పాలక సంస్థ వారు అందిస్తున్న యూనిఫాంని ధరించాలని వారికి తెలిపారు. అలానే ఎవరైతే వర్కర్స్ హాజరుకు రాలేదో వారికీ హాజరు రిజిస్టర్‌లో గైర్హాజరు నమోదు చేసారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ శానిటరీ వర్కర్స్‌కి బ్యాంకుల నుంచి సుమారు 1 లక్ష రూపాయల వరకు రుణాలు ఇప్పించటానికి ఇప్పటికే పలు బ్యాంకుల అధికారులతో మాట్లాడటం జరిగింది అని తెలిపారు. అనంతరం రాజపనగల్ రోడ్ లో జరుగుతున్న రోడ్డు చిమ్మే పనులను పర్యవేక్షించి, శానిటేషన్ నాలుగో డివిజన్ నందు జరుగుతున్న శానిటేషన్ పనులను పర్యవేక్షించారు.

**నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన :** ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ ఒంగోలు నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా మొదటగా 36 వ డివిజన్ నందు గల గాంధీ పార్క్ లో జరుగుతున్నా పలు అభివృద్ధి కారక్రమాలను నగర పాలక సంస్థ ఎంఈ,డీఈ,ఏఈ ఆ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులతో కలిసి పరిశీలించి, పార్క్ నందు జరుగుతున్నా పనులను త్వరలోనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్‌కి తగు సూచనలు ఇచ్చారు.. అలానే పార్కులో గల పిల్లలు ఆడుకొనే ఊయలలు మొదలైనవి రాబోవు సంక్రాంతి పండగ లోపల రిపేర్ చేసి వాడుకలోకి తీసుకురావాలి అని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారు.

అనంతరం కమీషనర్ , ఒంగోలు నగర సుందరీకరణ పనులలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి అద్దంకి బస్టాండ్ వరకు ఉన్న రోడ్ మధ్యలో గల డివైడర్లనందు కొత్తగా నాటుతున్న మొక్కల పనులను సంబంధిత కాంట్రాక్టర్ కలిసి పరిశీలించి వారికీ తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ఒంగోలు నగరంని సుందరముగా తీర్చటంలో భాగంగా ఇప్పటికే నగరంలో గల ప్రధాన రహదారుల డివైడర్లకు కొత్తగా పెయింటింగ్ పనులు అలానే డివైడర్లనందు మొక్కలు నాటే పనులు చెప్పటడం జరిగింది అని, అలానే ఆయా పనులను త్వరలో పూర్తి చేసే విధముగా నగర పాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**అన్న కాంటీన్ పరిశీలన :** ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కలెక్టరేట్ కి ఎదురుగ గల ఓల్డ్ రిమ్స్ నందు ఉన్న అన్న కాంటీన్‌ను శుక్రవారం పరిశీలించి, అక్కడ ప్రజలకు అందచేయుచున్న టిఫిన్ యొక్క నాణ్యతను అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. తరువాత ఐవోటీ పద్దతి ద్వారా ప్రజలకు అందచేయబడుతున్న టోకెన్ వివరాలను కంప్యూటర్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్న కాంటీన్లను చాల ప్రతిష్టాత్మకంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. వీటిలో భాగంగా పేద ప్రజలకు అందచేస్తున్న ఆహార నాణ్యత ఎలా ఉందో అలానే కాంటీన్ యొక్క మెయింటనెన్స్, ఇక్కడ ఉన్న సిబ్బంది యొక్క పనితీరు గురించి పరిశీలించటం జరిగింది అని తెలిపారు. మన ఒంగోలు నగరంలోని 4 అన్న కాంటీనులకు 4 గురు ఏఈలను నోడల్ ఆఫీసర్లను నియమించటం జరిగిందని తెలిపారు. ఈ 4 గురు నోడల్ ఆఫీసర్లు తమ పరిధిలో గల అన్న కాంటీన్లను ప్రతి రోజు వెళ్లి, అక్కడ ప్రజలకు అందచేస్తున్న టిఫిన్, భోజనం ,ఆహార నాణ్యత ,అక్కడి అవసరాలు గురించి ప్రతిరోజూ తమకు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

# రెడ్ క్రాస్ సంస్థ పాలకవర్గం పై వస్తున్న అవినీతి ఆరోపణల పై సిఐడి చేత సమగ్ర విచారణ జరిపించాలి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)**

రెడ్ క్రాస్ లో జరుగుతున్న అనేక పరిణామాల పైన నెల్లూరు నగరంలోని ట్రంక్ రోడ్ నందు గల ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పాసిం నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రానికి దేశానికి తలమానికంగా ఉన్న రెడ్ క్రాస్ సంస్థ ఇటీవల కొంతమంది రాజకీయ నాయకులు జొరబడిన కారణంగా క్రమంగా పత్రికల్లో వస్తూ రెడ్ క్రాస్ చేసిన సేవలు మసకబారుతున్నాయని తెలిపారు. గతంలో ఈ సంస్థలో ఏ రాజకీయ పార్టీకి సంబంధంలేని సామాజిక కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు ఉండి దాని ఎంతో గౌరవప్రదంగా నిర్వహించేవారు. ఇప్పుడున్న పాలకవర్గం దానిని కమర్షియల్‌గా మార్చి బ్రష్టు పట్టిస్తున్నారని ఈ పాలకవర్గం వచ్చినప్పటి నుంచి జరిగినటువంటి అన్ని కార్యక్రమాల పైన సిఐడి చేత సమగ్రమైన విచారణ జరిపించి రెడ్ క్రాస్ ప్రతిష్టను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు ఉన్న చైర్మన్ తన పదవికి రాజీనామా చేసి మేనేజింగ్ కమిటీ మెంబర్గా ఉంటానని అంటున్నారని ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి మేనేజింగ్ కమిటీ మెంబర్‌గా కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కోవిడ్ టైంలో ఈ పాలకవర్గం పైన అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని వాటి పైన కూడా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పుడున్న పాలకవర్గాన్ని పూర్తిగా రద్దు చేసి కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెడ్ క్రాస్ సంస్థ కోసం అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రెడ్ క్రాస్ లో వస్తున్న అనేక అవినీతి ఆరోపణ సమగ్రమైన సమాచారం సేకరించి త్వరలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాల తోటి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి రెడ్ క్రాస్ సంస్థ ప్రతిష్ట పెంచే విధంగా చేసే పోరాటంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని తెలిపారు.

# చెన్నకేశవ ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 10)**

స్థానిక చెన్నకేశవ ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్చకుడు మణికంఠ మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజు ఆ దేవ దేవుడిని ఉత్తర ద్వారంలో నుంచి వెళ్లి దర్శించుకోంటే సద్గతులు సంప్రాప్తిస్తాయని, ఏడాదికి మూడు వందల అరవై ఐదు రోజులున్నా వాటిలో పవిత్రమైన రోజులు కొన్ని మాత్రమేనన్నారు. వాటిలో అత్యంత పవిత్రమైన రోజు ముక్కోటి ఏకాదశి. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా పిలుస్తారు. వ్యాస మహర్షి రచించిన భవిష్యోత్తర పురాణం ప్రకారం సాధారణంగా మార్గశిర మాసం శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశిగా జరుపుకోంటారు. అయితే ఈ ముక్కోటి ఏకాదశికి ఓ ప్రత్యేకత ఉంది. మార్గశిర మాసంలో కానీ.. పుష్య మాసంలో కానీ.. ధనుర్మాసం అంటే సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించాక వచ్చే శుక్ల పక్ష ఏకాదశిని మాత్రమే ముక్కోటి ఏకాదశిగా జరుపుకోవాలని శాస్త్ర పండితులు సూచిస్తున్నారు. ఏకాదశి అంటే 11. ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, మనసు కలిపి మొత్తం 11. ముక్కోటి ఏకాదశి వ్రతం నియమ నిష్ఠలతో ఆచరించే వారికి జ్ఞానం కలుగుతుంది. అలాగే భగవత్ తత్వం బోధపడుతుంది. పరమ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజు నిష్ఠగా సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే మామూలు రోజుల్లో కన్నా కోటి రెట్లు ఫలితం అధికంగా ఉంటుందంటారు. ముక్కోటి ఏకాదశి రోజు చేపట్టిన ఉపవాస దీక్ష ఆ మరుసటి రోజు అంటే ద్వాదశి రోజు ఉదయాన్నే శుచిగా పూజా కార్యక్రమం ముగించుకొవాలి. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చలపతిరావు, పల్లపోతు వెంకట్రావు, భక్తులు గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

## ప్రైవేటు బస్సులు, ఆపరేటర్‌లకు సూచించిన ప్రకాశం జిల్లా ఉప రవాణా అధికారి ఆర్ సుశీల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)**

ప్రయాణీకుల అవసరాలను సొమ్ము చేసుకుంటూ అధిక చార్జీలు వసూలు చేస్తే అలాంటి బస్సులు, ఆపరేటర్‌లపై చర్యలు తప్పవని ప్రకాశం జిల్లా ఉప రవాణా అధికారి ఆర్ సుశీల హెచ్చరించారు. తన కార్యాలయంలో రవాణా అధికారులు, బస్ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె అధికారులు ఆపరేటర్ కి పలు ఆదేశాలు, సూచనలు చేశారు. సమావేశంలో కాంటాక్ట్ క్యారేజి బస్సులు, లారీ, విద్యాసంస్థల బస్సులు, ట్యాక్సీ క్యాబులు, ట్రైలర్స్ కమర్షియల్ , ఇతర రవాణా వాహనముల యజమానులు పాల్గొన్నారు. ఉప రవాణా కమీషనర్ అర్. సుశీల కాంట్రాక్టు క్యారేజి బస్సుల యజమానులు సంక్రాంతి పండుగలు సందర్భముగా ప్రయాణికుల వద్ద చార్జీలు అధికముగా వసూలు చేయరాదని ఎవరైనా, ఎక్కడయినా అధిక చార్జీలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే చర్యల తప్పవని హెచ్చరించారు. డ్రైవర్ ,క్లీనర్‌లు ప్రయాణికులతో గౌరవంగా మెలగాలని తాగి వాహనమును నడుపరాదని, సరైన రికార్డులు వెంట ఉంచుకోవాలని ఉల్లంఘించిన యెడల వాహనాన్ని సీజ్ చేయడం తోపాటు డ్రైవర్‌ని ప్రాసిక్యూషన్ కు పంపుతామన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని రవాణా సేవలు అన్ని వాహన్ సైట్ లోకి మారిన కారణంగా ప్రతి వాహనదారులు త్రైమాసిక పన్నును సకాలంలో చెల్లించుటకు మొదటిగా ప్రతి ఒక్కరు వాహన్ ఎన్ ఐ సి నందు ఈ-కేవైసీ మండల్ మ్యాపింగ్ మొబైల్ అప్డేషన్ చేయించాల్సి ఉందని. ప్రతి వాహనదారుడు త్రైమాసిక పన్ను యొక్క చివరి తేదీ అనగా 31-01-2025 వరకు వేచి ఉండక ఈ నెల 25వ తేదీ లోగా వాహన్.ఎన్ఐసి వెబ్సైటు నందు ఇవన్నీ అప్డేట్ చేసుకొని ముందస్తుగా త్రైమాసిక పన్ను చెల్లించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ఎంవీఐలు ఎ.కిరణ్ ప్రభాకర్, కే.రామచంద్ర రావు, మోటార్ వాహనముల తనిఖి అధికారులు, కె.జయ ప్రకాష్ , సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)**

కొత్తపట్నం మండలంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పర్యటించారు. కొత్తపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్స్‌ను ప్రారంభించారు. పక్కన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విధానాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ నేను ఈ మండల సమావేశంలో మొదటిసారిగా పాల్గొన్నడం జరిగింది. అధికారులు అందరూ చాలా వరకు కొత్త వారు వచ్చారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా మీరంతా పని చేయాలనీ అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శిలు అందరూ గ్రామాలలో పండగ సందర్భంగా తాగునీరు, పారిశుద్ధి పనులు, వీధిలైట్లు పనిచేలా చూసుకోవాలి అన్ని కోరారు. కార్యక్రమం అనంతరం పాదర్తి గ్రామం నందు టీడీపీ నాయకులు ముగా పోలరాజుని పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా రంగానికి కొత్త రూపనిస్తున్న మంత్రి లోకేష్

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

## వినుకొండ నిర్మల పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న జీవీ, మక్కెన





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 10)**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచీ రాష్ట్ర విద్యారంగానికి మంత్రి లోకేష్ కొత్తరూపుని ఇస్తున్నారని కొనియాడారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. చదువుతో పాటు ఆటలు, సంపూర్ణ వికాసానికి ప్రాధాన్యత ఇచ్చేలా అనేక సంస్కరణలు తీసుకుని వస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలని తెలిపారు. వినుకొండ నిర్మల పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలికలు వేసిన రంగు రంగుల ముగ్గులను తిలకించారు. విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం మాట్లాడిన చీఫ్ విప్ జీవీ మంత్రి లోకేష్ నేతృత్వంలో విద్యాలయాల్లో మౌలిక వసతులు, పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని చెప్పారు. విద్యారంగం సమగ్రాభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయింపులు కూడా పెంచారని గుర్తు చేశారు. ఇదే సమయంలో చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ఉన్నత చదువులు చదువుకోవాలని వారికి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయని, విద్యారులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేదరికం నుంచి ఉన్నత చదువులతో ఉన్నత శిఖరాలకు ఎదగారని, కలాం, ఎన్టీఆర్, లాంటివారు పేద కుటుంబాల నుంచి పైకొచ్చారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తుకు ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు, పెద్దలు, గురువులను గౌరవించి పూజించాలని, మంచి మంచి ఆశయాలు, భావాలు ఉన్నవారే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని చెప్పారు. అందరూ సేవాభావంతో పనిచేయాలని, తోటివారికి తోడ్పాడాలి, పదిమందికి సాయపడే విధంగా తయారు కావాలని సూచించారు. మన వినుకొండ ప్రాంతంతో పాటు పల్నాడు, రాష్ట్రాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశించిన విధంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని భగవంతుడిని కోరుకుంటున్నానని, తన ఆశీస్సులు కూడా వారికి అందిస్తున్నానని తెలిపారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# 2047 కల్లా దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్





## చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### కొండ్రముట్లలో మినీ గోకులం ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ, మక్కెన

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 10)

సీఎం చంద్రబాబు నాయకత్వంలో 2047 కల్లా అభివృద్ధిలో రాష్ట్రం దేశానికి ఆదర్శ నమూనాగా నిలుస్తుందని స్పష్టం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా ఐదేళ్ల పాలనలో అవినీతి, దోపిడీ తప్ప ప్రగతి ఊసెరగని రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి పనులు పరుగులు పెట్టడమే అందుకు నిదర్శనం అన్నారు. ఇదే సమయంలో ప్రజల్లోకి వస్తా అంటున్న జగన్ వచ్చి ఏం మాట్లాడతారు.. పోలవరం, అమరావతి శరవేగంగా పూర్తి అవుతున్నాయని చెబుతారా? మాకు చేతగానివి చంద్రబాబు చేసి చూపిస్తున్నారని చెబుతారా? అని ఎద్దేవా చేశారు. 5ఏళ్లు పాలించి... పోలవరంలో 5% కూడా పూర్తి చేయలేక పోయిన అసమర్థుడు జగన్ అంటూ చురకలు వేశారు. పల్లె పండగలో భాగంగా ఈపూరు మండలం కొండ్రముట్లలో శుక్రవారం గోకులం షెడ్డును మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. వ్యవసాయానికి అనుబంధంగా పశుపోషకులకు చేయూత అందించేందుకు, పాడి పరిశ్రమ ప్రోత్సహానికి ప్రభుత్వం మినీ గోకులాలను ప్రారంభించిందన్నారు. గ్రామాలకు సురక్షిత రోడ్లు, గోకులాలు, తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ అయిదేళ్ల పాలనలో అవినీతితో దుర్మార్గంగా దోచుకున్నారు గానీ, నిరుపేదలను పట్టించుకోలేదన్నారు.

పేద కుటుంబాలకు రూ.2.30 లక్షలతో 10% అంటే రూ.23 వేలు చెల్లిస్తే రూ.2.30 లక్షల గోకులం యూనిట్ నిర్మాణం జరిగిందన్నారు. చిన్న, సన్నకారు రైతులకు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉపయోగపడే ఈ గోకులాలను రాష్ట్రవ్యాప్తంగా 25,295 గోకులాలను ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. పల్నాడు జిల్లాలో రూ.16.45 కోట్లతో 715 గోకులాలు నిర్మిస్తున్నారని తెలిపారు. పేదలకు ఉపయోగపడే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ పొందుతుందన్నారు. 2018లో తెదేపా ప్రభుత్వం గోకులం పథకం కింద పశువులను పెంచేందుకు మినీ షెడ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. అయితే ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అనాలోచిత చర్యతో ఈ పథకాన్ని నిలిపివేశారని మండిపడ్డారు. జాతీయ ఉపాధి హామీ పథకం అనుసంధానంగా గోకులం మినీ షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఈ ప్రోత్సాహం వెనుక ఆర్థిక ప్రగతి ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. గోకులాల ద్వారా ఆదాయం వస్తుందని, తద్వారా ఆర్థిక ప్రగతి పెరుగుతుందని, రాష్ట్ర ఆర్థిక ప్రగతి కూడా సాధిస్తుందన్నారు. ఇదే సమయంలో నదుల అనుసంధానం మొదలు పెట్టిన మహానేత చంద్రబాబు అన్న చీఫ్ విప్ జీవీ ఆ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ప్రాజెక్టుతో పల్నాడు, ప్రకాశం జిల్లాలు, రాయలసీమ సస్యశ్యామలం అవుతాయి. నదుల అనుసంధానం వల్ల గోదావరి జలాలతో ఒక పంట, కృష్ణా జలాలతో మరో పంట పండించుకునే అవకాశం వస్తుందన్నారు. రెండు నదులతో రెండు పంటలు పండించుకునే మంచి రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, బొల్లాపల్లి రిజర్వాయర్ వినుకొండలో రావడం తమ అదృష్టమని.. ఆ ప్రాజెక్టు ద్వారా పల్నాడు అంతా ఊరురా నీరిచ్చి పంటలు పండించుకునే అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నాయకత్వంలో మినీ గోకులాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో ఇలాంటి పథకాలను పేద రైతులకు ఇచ్చినట్లయితే వారి ఆర్థిక ప్రగతికి సోపానం అవుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని గోకులాన్ని నిర్మించుకున్నారని, ఎక్కడా రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనాన్ని చేకూర్చిందన్నారు.

# కార్పొరేషన్ సబ్సిడీ రుణములకు దరఖాస్తు చేసుకోండి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 10)



మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఇతర కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనుక బడిన వారికి జీవనోపాధి కల్పించి నిమిత్తం 30 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందజేయుటకు ఈ నెల 16వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా ఇద్దరికి, కాపు కార్పొరేషన్ ద్వారా ఇద్దరు, రెడ్డి కార్పొరేషన్ ద్వారా ఇద్దరు, ఈబి సి కార్పొరేషన్ ద్వారా ఇద్దరు, కమ్మ కార్పొరేషన్ ద్వారా ఇద్దరు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఒకరు, క్షత్రియ కార్పొరేషన్ ద్వారా ఒకరు మొత్తం 39 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందజేయడం జరుగుతుందని, సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేయువారు వారి దరఖాస్తును ఎపీఓ బిఎంఎంఎస్ నందు ఈ నెల 16వ తేదీ లోపు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారుడు కులం సర్టిఫికెట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, సెల్ ఫోన్ తీసుకొని ఆన్లైన్ సెంటర్ నందు గాని, సమీప సచివాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో ఎన్. విజయ ప్రకటనలో తెలిపారు.

## కోడిపందాలు ఆడితే కఠిన చర్యలే ఎస్ఐ అనుక్




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 10)

మండలంలోని సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో ఎక్కడైనా కోడి పందేలు కానీ, జూదం కానీ ఆడినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అనుక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కదిరి బ్రదర్స్



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 10)

నెల్లూరు జిల్లా వరికుంటపాడు గ్రామంలో శ్రీ.వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మెన్ కె.వి .ప్రకాశ్ రావు దంపతులు , సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు కెవి ప్రకాశ్ రావుకి కదిరి పార్థసారథి కి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి శ్రీదేవి, కదిరి రాణి,కదిరి భువనేష్, కదిరి వేదశ్రీ,కదిరి వసంత,కదిరి కుసుమ,గుత్తి రాజా,పట్నం తిరుపతయ్య, గుడి స్థాపికుడు సూర్యనారాయణ, కె వి నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల చైర్మన్ ఇరగని చలపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

## తహసీల్దార్ రమణారావు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 10)

మండల స్థాయి విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలని తహసీల్దార్ రమణారావు కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రతినెల రెండవ శుక్రవారం మండల స్థాయి అధికారులు బంగారు బాల్యం కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ల పద్మజ ఎంపీడీవో, విద్యాశాఖ, పోలీస్ శాఖ, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ సమన్వయంతో బంగారు బాల్యం మండల కమిటీ కృషి చేయాలని తహసీల్దార్ రమణారావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని, బాల్య వివాహాలపై అవగాహన కలిగించాలని, బాల కార్మిక వ్యవస్థపై దృష్టి సారించి బాలలంతా బడికి వెళ్ళేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా వివాహ నమోదు చట్టం పై అవగాహన కలిగించి గ్రామంలో జరిగే వివాహలను నమోదు చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ ప్రతినిధి రవి, ఎంపీడీవో కార్యాలయ ప్రతినిధి సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి ధన్యవాదాలు

## బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రజల అభిప్రాయాలు, సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లగలగడం, ప్రజలకు అనుకూలమైన పరిష్కారాలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తాజాగా నా పరిధిలోని మధుమేహ వ్యాధిగ్రస్తుల సమస్యను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి తెలియజేసి, ఆ సమస్యను పరిష్కరించడంలో కీలకంగా పనిచేయడం జరిగింది. నవంబర్ 29,2024 తేదీన కొంతమంది వృద్ధులు నా దగ్గరకు వచ్చి రైల్వేలో దూర ప్రయాణాలు చేసేటప్పుడు డయాబెటిక్ పేషంట్లకి ఆహారము దొరకడం ఇబ్బందిగా ఉంది అని తెలియజేయడం జరిగింది. నేను వెంటనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి ఈమెయిల్, సీపీజీఆర్ఏఎంఎస్ పోర్టల్ ద్వారా సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వారి పీఏతో కూడా మాట్లాడటం జరిగింది. దీనికి సంబంధించి, గ్రీవెన్స్ ఐడి: (ఎంవోఆర్ఎల్వై/ఈ/2024/0032279) , రైల్వే మంత్రి సంబంధిత రైల్వే అధికారులకు ఈ సమస్యను పరిష్కరించేందుకు ఫార్వర్డ్ చేశారు. "మధుమేహ పేషెంట్స్‌కి కూడా రైల్వే మెనూలో ఆహారం బుక్ చేయవచ్చు" అని ఈరోజు కొన్ని పత్రికల్లో రావడం నిజంగా చాలా సంతోషమనిపించింది. ఇది డయాబెటిక్ పేషెంట్స్ కి చాలా సంతోషకరమైన వార్త. ఈ సమస్యను పరిష్కరించిన అశ్విని వైష్ణవికి, రైల్వే అధికారులకు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు , ప్రజల అభిప్రాయాలు, సూచనలను ఎంతగానో గౌరవిస్తుందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు అని పేర్కొన్నారు.





# హరినామస్మరణతో మార్మోగిన వైష్ణవాలయాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలు హరినామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేకువజామున మూడు గంటల నుంచి కీ లైన్లలోకి చేరి చెన్నకేశవ స్వామి ఆలయంలో అలాగే శ్రీగిరిలో గోవింద నామ స్మరణ చేస్తూ ఉత్తర ద్వారం ద్వారా దైవ దర్శనం చేసుకొన్నారు.. ఒంగోలు నగరంలోని శ్రీగిరి కొండ పై వేంచేసి ఉన్న ప్రముఖ వైష్ణవ క్షేత్రాలలో ఒకటిగా ఖ్యాతి గడించిన కుర్తాళం పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా కలియుగనాథుడైన శ్రీనివాసుడు ఉత్తర ద్వారం వద్ద వేంచేసి భక్త కోటిని అనుగ్రహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను దేదీప్యమా నంగా తీర్చిదిద్ది ఉత్తర ద్వారం వద్ద ఏర్పాటు చేసిన గరుడ వాహనం పై కొలువు తీర్చారు. వేకువజామునుండే వందలాదిగా తరలివచ్చి స్వామి వారి ముందు క్యూ లైన్లలో బారులు తీరిన భక్తజనం గరుడ వాహనం పై నయనమనోహరంగా దర్శనమిస్తున్న బ్రహ్మాండ నాయకున్ని కనులారా గాంచి తరించారు.









## శ్రీ సాయి మహా విద్యాలయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వేదయపాలెంలో ఉన్న శ్రీ సాయి మహావిద్యాలయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థి , విద్యార్థిని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మన తెలుగు పండగల్లో సంక్రాంతి ఎంతో ముఖ్యమైంది మరి ముఖ్యంగా రైతులకు ఎంతో ఇష్టమైన పండుగని అట్టి పండుగ యొక్క విశిష్టతను ఈనాటి చిన్నారులకు ఎక్కువ మందికి తెలియదన్నారు. ఈ తరం చిన్నారులకు ఆ పండుగ యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. బొమ్మలు కొలువు గంగిరెద్దులు హరిదాసు పగటి వేషా గాళ్లు కోడిపందాలు, చెరుకు గడలు వంటి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి , విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు అందరు పాల్గొన్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ప్రయివేటు బస్సులు నడిపేందుకు ఆసక్తి కలిగిన వారికి అనుమతులిస్తాం

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)

నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని ఇతర పట్టణాల్లో ప్రవేటు బస్సులను నడిపేందుకు ఆసక్తి కలిగిన వారు ముందుకు వస్తే వెంటనే అనుమతులిస్తామని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రాంతీయ రవాణా ఆథారిటీ సమావేశం నిర్వహించారు. నెల్లూరు నగరంలో ఇప్పటికే పర్మిట్ ఉన్న రూట్లు, నూతన రూట్లలో సిటీ బస్లు తిప్పుకునేందుకు ప్రవేటు ఆపరేటర్లకు అనుమతికి చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ప్రభుత్వ ప్రజా రవాణా శాఖ ఆర్ టి సి లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేసి అనుమతి మంజూరు చేయాలని సూచించారు. నెల్లూరు నగరంతో పాటు రూరల్ పరిధిలో ప్రతిపాదించిన ఇప్పటికే అనుమతి ఉన్న 7 రూట్లలో, నూతనంగా అనుమతి కోరియున్న 7 రూట్లలో ప్రవేటు బస్ సర్వీసులు తిప్పుకునేందుకు దరఖాస్తులను జిల్లా కమిటీ ఆమోదిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆర్టీసీ కూడా ప్రవేట్ తో పోటీ పడి , టౌన్ సర్వీసులు నడపాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు విభాగాలు అంతిమంగా ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాలని కోరారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ చందర్, ఆర్టీవో సిరి చందన, జిల్లా ప్రజా రవాణా అధికారి మురళీ బాబు, పలువురు రవాణా, ప్రజా రవాణా శాఖల అధికారులు, దరఖాస్తు చేసుకున్న ప్రవేట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ రీసర్వే



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 10)

రెవెన్యూకు సంబంధించిన సమస్యలు త్వరితగతిన పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం గ్రామ రీసర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా పెద్దారవీడు మండలం బద్వీడు పంచాయతీ ప్రగళ్ళాపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ రీ సర్వే గ్రామసభ అవగాహన ర్యాలీనీ మండల తహసీల్దార్ సరెంధర్ కుమార్ శుక్రవారం అవగాహన ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్దారవీడు రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపి, గ్రామ రెవెన్యూ అధికారి రవితేజ, గ్రామ సర్వేయర్ సత్యనారాయణ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గం రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూడమంచు కొండగురవయ్య, సర్పంచ్ సుబ్బయ్య, కొండయ్య గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామస్వామి వారి సేవలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

### ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వేమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)

నగరంలోని బాలాజీ నగర్ నందు వెలసియున్న శ్రీ సీతారామ స్వామి వారిని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి దర్శించుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామివారికి మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కతం ప్రతాపరెడ్డి, దేవస్థానం నిర్వాహకులు, ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేమిరెడ్డి గోత్రనామాలతో అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. నగర ప్రజలు స్వామివారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అర్చక స్వాములు తీర్థ ప్రసాద వినియోగాలు అందించే వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, 16వ వార్డు నాయకులు శ్రీకాంత్ రెడ్డి, 13వ నాయకులు ఊటుకూరు చంద్ర, 15వ వార్డు కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, మద్దినేని శ్రీనివాసులు రావు, ఎక్స్ కార్పొరేటర్ భాషు, పావురాల రమేష్, శ్రీనివాస్ చౌదరి, శీలం, కమ్మ కళ్యాణి, కాయల తిరుపతి, బారు అశ్విన్, కేవిడి ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపిలు మాగుంట, లావు, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమల లోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం, వెంకటేశ్వర స్వామి వారిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.





# ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పతంగులు పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 10)

మండల కేంద్రంమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముక్కోటి పర్వదినం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి అధ్యక్షతన సంక్రాంతి సంబరాలలో భాగంగా పతంగుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో పతంగుల విశిష్టతను గురించి వివరించారు. పతంగుల పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



# వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 10)

వైకుంఠ ఏకాదశి సందర్భంగా పొదిలి పట్టణంలోని శ్రావణి ఎస్టేట్ నందు గల కలియుగ దైవం శ్రీమతి లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అమ్మవారి ఉత్తర ద్వార దర్శనం భాగ్యం వైభవంగా నిర్వహించారు. ఉభయ దాతలు అయిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సుఖ, సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం వేళ వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి నగరోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నగరోత్సవంలో తొలుత ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు డ్రా నిర్వహించారు. డ్రాలో విజేతలుగా నిలిచిన మహిళలకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు పట్టుల చీరలు అందజేశారు.





# ఆర్యవైశ్యుల సేవలు ఆదర్శప్రాయం నారాయణ విద్యాసంస్థలు జీఎం విజయ భాకర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 10)

ఆర్యవైశ్యులు సేవలు ప్రతిఒక్కరూ ఆదర్శప్రాయం అని నారాయణ విద్యాసంస్థలు జనరల్ మేనేజర్ వేమి రెడ్డి విజయ భస్కర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో నీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గురువారం రాత్రి అర్బన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యలకు ఉచిత ఫల సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవలు ఎనలేనివారు అని కొనియాడారు. గతంలో చూసుకుంటే ప్రతి ఊరిలో గుడి బడి సత్రాలు వారు దానాలు చేశారన్నారు... అర్బన్ ఆర్యవైశ్య సంఘం మొదటి వార్షికోత్సవం, సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు సరుకులు పంపిణీ చేయడం శుభ పరిణామాలు వారిని అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యమాల్లోనూ చేయాలి ఆయన సూచించారు. అనంతరం మరో ముఖ్య అతిథి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ అద్యక్షులు చిన్ని రామ సత్య నారాయణ మాట్లడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్యవైశ్యలకు ఫల సరుకులు పంపిణీ చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్యవైశ్యులకు సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండా ప్రవీణ్ శంకర, సేగు షణ్ముఖరావు,కోట గురు బ్రహ్మం, కోట సత్యనారాయన, రమేష్, గాథంశెట్టు హేమంత్, ఎం పీ ఆంజనేయులు, పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.







